# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1

సంపుటి : 14 సంచిక : 310 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 06-11-2025 పేజీలు : 12 వెల రూ.3/




## ఏపీ బనకచర్ల, కర్ణాటక ఆల్మట్టిపై

# సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం

- పోలవరం-బనకచర్ల అనుసంధానంపై సుప్రీంకు తెలంగాణ
- కర్ణాటక చేపడుతున్న ఆల్మట్టి ఎత్తు పెంపును అడ్డుకోవాలని నిర్ణయం
- ఆల్మట్టిపై సుప్రీంకోర్టులో మరో ఐఏ దాఖలుకు సిద్ధం అభ్యంతరాలను పట్టించుకోకుండా ఏపీ డీపీఆర్ టెండర్లు
- కేంద్రం చర్యలు తీసుకోకపోవడంతో న్యాయపోరాటానికి దిగిన సర్కార్
- సుప్రీంకు వెళ్లడంపై జలవనరుల నిపుణుల ఆందోళన



**హైదరాబాద్ / విజయవాడ, నవంబర్ 5**

పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక చేపడుతున్న రెండు కీలక ప్రాజెక్టులపై న్యాయపోరాటానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. ఏపీ తలపెట్టిన పోలవరం-బనకచర్ల అనుసంధానంతో పాటు, కర్ణాటక చేపడుతున్న ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపును అడ్డుకునేందుకు సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించింది. ఈ రెండు అంశాలపై వేర్వేరుగా న్యాయపరమైన చర్యలు చేపట్టేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. కర్ణాటక ప్రభుత్వం చేపడుతున్న ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ఇంటర్‌లొక్యూటరీ అప్లికేషన్ (ఐఏ) దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఆల్మట్టి డ్యాం ఎత్తును 524.256 మీటర్లకు పెంచి నీటిని నిల్వ చేసుకోవడానికి బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ అనుమతించగా, దానిపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. దీంతో ట్రైబ్యునల్ నివేదిక అమలుపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ కేసు విచారణలో ఉండగానే,

మిగతా 2 లో..



## బీహార్‌లో ఎన్‌డిఏ కూటమిదే విజయం

- మరోమారు ప్రజలు పట్టం కట్టబోతున్నారు
- ప్రజల్లో మార్పు గమనించానన్న మోడీ

2 లో

బిహార్‌లో గత ఇరవై ఏళ్లలో కనీవినీ ఎరగని విజయాన్ని ఎన్డీయే కూటమి ఈసారి సాధించబోతోందని, ఓటర్లు ఆ మేరకు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. మరోమారు ఎన్‌డిఎదే బీహార్ అని అన్నారు.



ఖరీఫ్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల

## ధాన్యం సేకరణ

- రూ.12,200 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం
- పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

వివరాలు 2

# భవిష్యత్‌పైనే నా దృష్టి..

- టెక్నాలజీయే మన శక్తి: లండన్‌లో చంద్రబాబు
- విజన్ ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్న చంద్రబాబు
- భవిష్యత్ తరాల కోసమే మా ప్రణాళికలన్న ఏపీ సీఎం
- మొంథా తుపాను సమయంలో టెక్నాలజీ వాడి నష్టాన్ని తగ్గించామని వెల్లడి



**అమరావతి,నవంబర్5**

"మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా దూరదృష్టితో ప్రణాళికలు రచించడం, ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి టెక్నాలజీని ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగించుకోవడమే సుపరిపాలన లక్ష్యం. భవిష్యత్ తరాలకు సురక్షితమైన, అభివృద్ధి చెందిన ప్రపంచాన్ని అందించడమే మా కర్తవ్యం" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. లండన్‌లోని ప్రతిష్ఠాత్మక 'ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్' (ఐవోడీ) పురస్కారాల ప్రదానోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన, తన ప్రభుత్వ విజన్‌ను, భవిష్యత్ కార్యాచరణను

మిగతా 2 లో..



## బీజేపీలో బీఆర్ఎస్ విలీనమయ్యే పరిస్థితి ఉంది..

- ఈ విషయాన్ని కవిత చెప్పారు: రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ బీజేపీకి తాకట్టు పెట్టారని విమర్శ
- బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఒప్పందం ఉందన్న ముఖ్యమంత్రి
- జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ మైనారిటీలకు భరోసా ఇచ్చారని వెల్లడి

వివరాలు 2

## తెలుగు రాష్ట్రాల్లో కార్తీక పౌర్ణమి సందడి





- సముద్రతీరాలు, నదీతీరాల్లో పుణ్యస్నానాలు
- ఆలయాల్లో శైవరాధన.. కార్తీక దీపాల వెలిగింపు

2 లో

తెలుగు రాష్ట్రాల్లో కార్తీకపౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామునే సముద్ర, నదీస్నానాలు ఆచరించారు. దగ్గరలోని ఆలయాలకు వెళ్లి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. గోదావరి, కృష్ణానదుల్లో స్నానం చేయడంతో పాటు, తీరప్రాంతాల్లో ఆలయాల్లో సందడి నెలకొంది. ఇకపోతే శివాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు జరిగాయి.



## ఛత్తీస్‌ఘడ్‌లో మరో ఎన్‌కౌంటర్

2

### ముగ్గురు మావోయిస్టుల హతం

ఛత్తీస్‌గఢ్ - తెలంగాణ సరిహద్దు బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయినట్లు తెలుస్తోంది.

# ఖరీఫ్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

అమరావతి,నవంబర్5

ఈసారి ఖరీఫ్ మాసానికి 51 లక్షల మెట్రిక్ టన్నుల మేర ధాన్యం కొనేందుకు సిద్ధం అయ్యామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. అంటే రూ.12,200 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం అయినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమైన సంస్కరణ చేశామని.. రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో రైతులను ఆదుకోవాలని నిర్ణయించామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అనేక సందర్భాల్లో ఏ విధంగా దళారులను ప్రోత్సహించినా పరిస్థితులను మార్చేందుకు కృషి చేశామన్నారు. రైతులతో మాట్లాడి ఈ పరిస్థితుల్లో మార్పులు తెచ్చేందుకు ప్రయత్నించామని చెప్పారు. తేమ శాతంలో పారదర్శకత లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడేవారన్నారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను.. 6 కోట్ల గోతాలను కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం కొన్ని సందర్భాలలో 6 నెలలు నుంచి 9 నెలల వరకు బకాయిలు ఇవ్వలేదని గుర్తుచేశారు. దాదాపు రూ.1670 కోట్ల బకాయిలు గత ప్రభుత్వం వదిలి వెళ్ళిందని విమర్శించారు. దాదాపు 87 శాతం ధాన్యం కొనుగోలు డబ్బులు 48 గంటల్లో ఇచ్చామని తెలిపారు. ఈ సారి 24 గంటల్లోనే పేమెంట్ చేసేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఉదయం, 12 గంటలకు, 2 గంటలకు, 4 గంటలకు, 7 గంటలకు ధాన్యం అమ్మినా రోజు వారికి పేమెంట్ చేస్తున్నామని.. అంటే కేవలం 2 గంటల్లోనే డబ్బు చెల్లిస్తామన్నారు. సెలవు రోజుల్లో మాత్రం తదుపరి రోజు చెల్లిస్తామని మంత్రి చెప్పారు. మాయిశ్చర్ రీడింగ్ విషయంలో బ్లూ టూత్ ద్వారా లెక్కించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వాట్సప్ ద్వారా ధాన్యం కొనుగోలుకు అవకాశం ఇస్తున్నామని... ఈ సీజన్‌లో రైతులు ఇప్పటికే ఈ సౌలభ్యాన్ని వాడుతున్నారని మంత్రి తెలిపారు. నవంబర్‌లో 11 లక్షలు, డిసెంబర్‌లో 25 లక్షలు, జనవరిలో 8 లక్షలు, ఫిబ్రవరిలో 3 లక్షలు, మార్చిలో మరో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు సిద్ధం అవుతున్నట్లు వెల్లడించారు. జనవరి నుంచి జిల్లా హెడ్ క్వార్టర్‌లలో గోధుమ కేజీ 18 రూపాయలకు అందించాలని చూస్తున్నట్లు తెలిపారు. దీపం 2 పథకం విషయంలో నవంబర్ 30 వరకు 3వ విడత కొనసాగుతుందని స్పష్టం చేశారు. మొంథా తుఫాను బాధితులకు పౌరసరఫరాల శాఖ నిత్యావసరాలు అందించిందన్నారు. ఇప్పటికే స్మార్ట్ కార్డ్‌లు 92 శాతం పంపిణీ పూర్తి అయిందని అన్నారు. నెలాఖరున మిగిలిన కార్డులు వెనక్కి తీసుకుని... మనమిత్ర యాప్ ద్వారా కోరిన వారికి పరిశీలించి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కౌలు రైతులకు 50 వేలు టార్పాలిన్‌లు ఉచితంగా అందిస్తామని మంత్రి అన్నారు. చాలా జిల్లాల్లో ఈ క్రాప్ పూర్తి అయిందని.. అసలు గతంలో వారు ఎంతమంది దగ్గర నుంచి కొనుగోలు చేశారో ఆ పార్టీ నేత చెప్పాలని డిమాండ్ చేశారు. 39 లక్షల 51 వేల ఎకరాలు ధాన్యం కొనుగోలు ఈ క్రాప్ కింద నమోదు అయినట్లు తెలిపారు. 85 లక్షల మెట్రిక్ టన్నులు క్రాప్ వస్తుందని భావిస్తున్నామన్నారు. పంట నష్టం నమోదు చేసి అందించినప్పుడు ధాన్యం కొనుగోలు చేయరని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నూటికి నూరు శాతం ఈ క్రాప్‌లో నమోదు అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. తమవి కాని ఆస్తులు రేషన్ కార్డు జారీలో చూపిస్తున్న మాట నిజమే అని అదంతా లెగసీ వల్ల వచ్చిందని.. దీనిపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కందిపప్పు విషయంలో ప్రైస్ ఇంటర్వెన్షన్ అవసరం లేదని భావిస్తున్నామన్నారు. గోధుమ 1 కేజీ కుటుంబానికి ఇచ్చే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పీడీఎస్ రైస్ విషయంలో 5 నిముషాల్లో నిర్ధారణ చేసి సీజ్ చేసే అవకాశం ఉంటుందని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

# ఏపీ బనకచర్ల, కర్ణాటక ఆల్మట్టిపై సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

ఆల్మట్టి ఎత్తు పెంపు వల్ల ముంపునకు గురయ్యే ప్రాంతాల్లో పునరావాసం కోసం కర్ణాటక ప్రభుత్వం గత సెప్టెంబర్‌లో రూ.70 వేల కోట్లు మంజూరు చేసింది. కేసు పరిష్కారం కాకుండానే కర్ణాటక ముందుకు వెళ్తుండటాన్ని సవాలు చేస్తూ కొత్తగా ఐఏ దాఖలు చేయాలని తెలంగాణ భావిస్తోంది.మరోవైపు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును కూడా సుప్రీంకోర్టులో సవాలు చేయనుంది. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ సహా పలు రాష్ట్రాలు, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), పర్యావరణ నిపుణుల కమిటీ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. గోదావరిలో నీటి లభ్యత, అంతర్రాష్ట్ర అనుమతులు లేకుండా ముందుకు వెళ్లవద్దని కేంద్ర సంస్థలు స్పష్టం చేశాయి. అయినప్పటికీ, ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు డీపీఆర్ రూపకల్పన కోసం టెండర్లను ఆహ్వానించింది. కేంద్రం నుంచి ఎలాంటి జోక్యం లేకపోవడంతో, సుప్రీంకోర్టు ద్వారానే దీనిని అడ్డుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.అయితే, ఈ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టును ఆశ్రయించడం సరైన వ్యూహం కాదని కొందరు జలవనరుల నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

దీనివల్ల ప్రాజెక్టుకు పరోక్షంగా చట్టబద్ధత కల్పించినట్లు అవుతుందని, ఒకవేళ సుప్రీంకోర్టు కేసును స్వీకరిస్తే ఇతర వేదికలపై వ్యతిరేకించే అవకాశం కోల్పోతామని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# భవిష్యత్‌పైనే నా దృష్టి..

ఆవిష్కరించారు.

గత అనుభవమే భవిష్యత్తుకు మార్గదర్శి

1990లలో ఐటీ రంగం భవిష్యత్తుపై అనేక సందేహాలున్నప్పటికీ, హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు బిల్ గేట్స్‌ను ఒప్పించగలిగానని చంద్రబాబు గుర్తుచేశారు. "ఆనాడు వేసిన బీజాలే ఈనాడు ప్రపంచ ఐటీ రంగంలో తెలుగువారిని కీలక స్థానంలో నిలబెట్టాయి. ఆ దూరదృష్టితోనే నేడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రాధాన్యాన్ని గుర్తించాం. దీని ఫలితంగానే, అమెరికా బయట గూగుల్ తన అతిపెద్ద ఏఐ కేంద్రాన్ని విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తోంది" అని ఆయన వివరించారు. భౌగోళిక రాజకీయ మార్పులు, వాతావరణ సంక్షోభం వంటి సవాళ్లను ఎదుర్కోవాలంటే పక్కా ప్రణాళిక, విజన్ తప్పనిసరని ఆయన స్పష్టం చేశారు.

ప్రజల కోసమే టెక్నాలజీ

టెక్నాలజీని కేవలం అభివృద్ధి కోసమే కాకుండా, ప్రజలకు సేవలను మరింత చేరువ చేయడానికి, వారిని ఆపదల నుంచి కాపాడటానికి వినియోగిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "ఇటీవల రాష్ట్రాన్ని తాకిన 'మొంథా' తుపాను సమయంలో టెక్నాలజీ ఆధారిత రియల్-టైమ్ గవర్నెన్స్ ద్వారా కచ్చితమైన అంచనాలు వేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగాం. పాలనలో పారదర్శకత పెంచేందుకు, ప్రజలకు సేవలను సులభతరం చేసేందుకు 700కు పైగా సేవలను నేరుగా వాట్సాప్ ద్వారానే అందిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు.

పెట్టుబడులకు స్వర్గధామం ఆంధ్రప్రదేశ్

వ్యాపార నిర్వహణలో వేగానికి ప్రాధాన్యమిస్తూ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని చంద్రబాబు అన్నారు. ఈ విధానాల ఫలితంగానే కేవలం ఏడాది కాలంలోనే ఆంధ్రప్రదేశ్ 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించిందని వెల్లడించారు. భారత్-యూకే మధ్య వాణిజ్య బంధం బలపడుతోందని, ఇది ఇరు దేశాల అభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. "భారత్ తన 100వ స్వాతంత్ర్య దినోత్సవం నాటికి ప్రపంచంలోనే నంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందన్న విశ్వాసం నాకుంది" అని ఆయన అన్నారు.
వాతావరణ మార్పులు ప్రపంచానికి అతిపెద్ద సవాలని, 'వసుధైక కుటుంబం' స్ఫూర్తితో దేశాలన్నీ కలిసికట్టుగా పనిచేసి భవిష్యత్ తరాలకు మంచి ప్రపంచాన్ని అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా, పురస్కారాలు అందుకున్న తన సతీమణి నారా భువనేశ్వరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# మల్టీప్లెక్సుల్లో మండుతున్న ధరలు

## ఇలా అయితే థియేటర్ల మూత తప్పదు హెచ్చరించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,నవంబర్5

దేశంలోసింగిల్ స్క్రీన్ థియేటర్లు బాగా తగ్గిపోయాయి. మల్టీప్లెక్స్‌ల హవా నడుస్తోంది. అయితే, టికెట్ రేట్ల దగ్గరినుంచి తినే వస్తువుల వరకు మల్టీప్లెక్స్‌లో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మినిమం టికెట్ ధర 200 రూపాయలు పైనే ఉంటోంది. కొన్ని మల్టీప్లెక్స్‌లలో వాటర్ బాటిల్ ధర 100 రూపాయలు.. కాఫీ ధర 700 రూపాయలు ఉంటోంది. సాధారణ, మధ్య తరగతి కుటుంబాలు మల్టీప్లెక్స్‌లకు వెళ్లే పరిస్థితి కనిపించటం లేదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని మల్టీప్లెక్స్‌లపై భారత అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. అత్యధిక ధరలు ఇలానే కొనసాగితే సినిమా హాళ్లు మూసుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది. మల్టీప్లెక్స్‌లలోని టికెట్ రేట్లు 200 రూపాయల వద్ద ఉండాలని కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిపై మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాతో పాటు మరికొంతమంది హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ప్రభుత్వ నిర్ణయంపై స్టే విధించింది. కానీ.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా అమ్మే ప్రతీ టికెట్‌కు సంబంధించిన ఆడిటబుల్ రికార్డ్స్ మెయిన్‌టేన్ చేయాలని ఆదేశించింది. అంతేకాదు.. ఆఫ్‌లైన్‌లో టికెట్ కొనే వారి నుంచి ఐడీ ప్రూఫ్ తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు నిర్ణయంపై ఓ పిటిషన్ వేసింది. ఆ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహ్తా బెంచ్ తాజాగా విచారణ జరిపింది. ఇఃచారణ సందర్భంగా



జస్టిస్ విక్రమ్ నాథ్ మాట్లాడుతూ.. 'మీరు వాటర్ బాటిల్‌కు 100 రూపాయలు, కాఫీకి 700 రూపాయలు తీసుకుంటున్నారు' అని అన్నారు. ఇందుకు మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తరఫున కేసు వాదిస్తున్న అడ్వకేట్ ముకుల్ రోహత్గీ స్పందిస్తూ.. 'తాజ్ హోటల్‌లో కాఫీకి 1000 రూపాయలు తీసుకుంటున్నారు. మరి మీరు ఆ రేట్‌ను ఫిక్స్ చేస్తారా?' అని అడిగారు. ఇందుకు విక్రమ్ నాథ్ బదులిస్తూ.. 'ఈ రేట్లు స్థిరంగా ఉండాలి. సినిమా రంగం రోజురోజుకు దెబ్బ తింటోంది. ఇలాంటి సమయంలో జనం వచ్చి సినిమాను ఎంజాయ్ చేసేలా రేట్లు ఉండాలి. లేకపోతే సినిమా హాళ్లు ఖాళీగా ఉండాల్సి వస్తుంది' అని అన్నారు. ముకుల్ స్పందిస్తూ..'కర్ణాటక హైకోర్టు తీసుకున్న నిర్ణయం సరైనది కాదు. ఆఫ్‌లైన్‌లో టికెట్ కొనే వారి నుంచి ఐడీ ప్రూఫ్ తీసుకోమంటే ఎలా?. ఐడీ కార్డులు పెట్టుకుని థియేటర్లకు ఎవరు వస్తారు?' అని ప్రశ్నించారు.

# తెలుగు రాష్ట్రాల్లో కార్తీక పౌర్ణమి సందడి

హైదరాబాద్ / విజయవాడ, నవంబర్ 5

తెలుగు రాష్ట్రాల్లో కార్తీకపౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామునే సముద్ర, నదీస్నానాలు ఆచరించారు. దగ్గరలోని ఆలయాలకు వెళ్లి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. గోదావరి, కృష్ణానదుల్లో స్నానం చేయడంతో పాటు, తీరప్రాంతాల్లో ఆలయాల్లో సందడి నెలకొంది. ఇకపోతే శివాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు జరిగాయి. ముఖ్యంగా ఉసిరి చెట్టు కింద దీపారాధన చేసి, అరటి డొప్పలలో దీపాలు వెలిగించి నదిలో వదిలారు. భక్తులు దానధర్మాలు, నదీ స్నానాలు చేసారు. శ్రీశైలంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా మల్లన్న దర్శనానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుండే పాతాళగంగలో పుణ్య స్థానాలు ఆచరించి స్వామిఅమ్మవార్ల దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. స్వామిఅమ్మవార్ల దర్శనానికి 4 గంటల సమయం, ప్రత్యేక దర్శాన్నికి 2 గంటల సమయం పట్టింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు.. ఆలయాల్లో దీపాలు వెలిగించి, పూజలు, అభిషేకాలు చేసారు. వరంగల్ వేయిస్తంబాల దేవాలయం, కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం, రామప్ప దేవాలయం, కురవి వీరభద్రస్వామి, పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ కొనసాగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు జరిగాయి. యాదాద్రి లక్ష్మీనరసింహుడి క్షేత్రంలో భక్తుల రద్దీ కనిపించింది. స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని భక్తులతో శైవ క్షేత్రాలు కిటకిటలాడాయి. శివనామస్మరణంతో శివాలయాలు మారుమోగాయి. తెల్లవారుజాము నుండే అలయాలకు చేరుకొని కార్తీక దీపాలు వెలిగించి, భక్తులు ప్రత్యేక అభిషేకాలు చేసారు. మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు.. బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారి దర్శనానికి బారులు తీరారు. బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, ఝూరాసంగం కేతకి సంగమేశ్వర, సంగారెడ్డి సోమేశ్వర ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా భద్రాచలం వద్ద గోదావరి నదిలో భక్తుల పుణ్య స్నానాలు ఆచరించారు. కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేసారు. మణుగూరు సబ్ డివిజన్ వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో శివాలయాలు కిటకిట లాడాయి. తెల్లవారుజాము నుంచి భక్తులు కార్తీక దీపాలు వెలిగించి, పూజలు చేస్తున్నారు. ధర్మపురి,బాసర, కాళేశ్వరంల వద్ద గోదావరి స్నానాలకు భక్తుల రద్దీ పెరిగింది. అనంతరం ఆలాయాల్లో దీపారాధాన చేపట్టారు.

# బీహార్‌లో ఎన్‌డిఎ కూటమిదే విజయం

న్యూఢిల్లీ,నవంబర్5

బిహార్‌లో గత ఇరవై ఏళ్లలో కనీవినీ ఎరగని విజయాన్ని ఎన్డీయే కూటమి ఈసారి సాధించబోతోందని, ఓటర్లు ఆ మేరకు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. మరోమారు ఎన్‌డిఎదే బీహార్ అని అన్నారు. ప్రజల్లో కనిపిస్తున్న మార్పునకు ఇది సంకేతం అన్నారు. 'ఆటవిక రాజ్య' నేతలు చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. బిహార్లో తాను ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నప్పుడు ప్రతిచోటా మునుపటి సభ కంటే భారీగా ప్రజలు వస్తున్నారని, ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున పాల్గొంటున్నారని చెప్పారు. బిహార్‌లో భాజపా-ఎన్డీయే మహిళా కార్యకర్తల్ని ఉద్దేశించి మంగళవారం ఆయన నమో యాప్ ద్వారా ప్రసంగించారు. 'మేరే బూత్.. సబ్‌సే మజ్‌బూత్' అనే సంకల్పంతో భాజపా మహిళా కార్యకర్తలు అమోఘమైన కృషి చేస్తున్నారని ప్రధాని ప్రశంసించారు. బిహార్ ఎన్నికలను నేనెంతో క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాను. అందువల్ల ఎన్డీయేదే గెలుపు అని ఖాయంగా చెప్పగలను. విజయంపై నాకెలాంటి సందేహం లేదు. పోలింగ్ మాత్రం ఇంకా పెరగాలని కోరుకుంటున్నాను. మహిళల సులభతర జీవనాన్ని మెరుగుపరడానికి, వారికి సాధికారత కల్పించడానికి ఎన్డీయే సర్కారు కట్టుబడి ఉంటుందని ఆయన చెప్పారు. ఎన్డీయే విజయం కోసం బిహార్ ప్రజలు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారని చెప్పిన ఓ మహిళతో మోదీ మాట్లాడుతూ- పేదలు, దళితులు, మహా దళితులు, బీసీలు, అత్యంత వెనుకబడిన వర్గాల్లోనూ ఇదే భావన ఉందని అన్నారు.

# బీజేపీలో బీఆర్ఎస్ విలీనమయ్యే పరిస్థితి ఉంది..

మొదటిపేజీ తరువాయి

బీజేపీలో బీఆర్ఎస్ విలీనమయ్యే అవకాశం ఉందని, ఈ విషయాన్ని గతంలో కల్వకుంట్ల కవిత చెప్పారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ బీజేపీకి తాకట్టు పెట్టారని ఆయన విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో మైనార్టీలను మభ్యపెట్టడానికి కుట్ర జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు బుధవారం ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ జోడో యాత్ర ద్వారా దేశంలోని మైనారిటీలకు రాహుల్ గాంధీ భరోసా ఇచ్చారని అన్నారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించి 3 నెలలైనా స్పందించలేదని విమర్శించారు. ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ ఇంకా అనుమతి ఇవ్వలేదని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఒప్పందం లేకపోతే ఎందుకు అనుమతించడం లేదని ప్రశ్నించారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో మరో ఎన్‌కౌంటర్

ఖమ్మం,నవంబర్5

ఛత్తీస్‌గఢ్ - తెలంగాణ సరిహద్దు బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం తాళ్లగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నారం, మారిమల్ల అడవుల్లో భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. ఆ ప్రాంతంలోని మావోయిస్టులను భద్రతా దళాలు చుట్టుముట్టినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు హతమైనట్లు సమాచారం. భద్రతా దళాలు సంఘటనా స్థలంనుంచి పెద్ద సంఖ్యలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. ఇంకా అదే ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. అయితే, మావోయిస్టుల మృతిపై పోలీసులు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.

## ఘనంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని స్థానిక భగత్ సింగ్ గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఏపీడబ్ల్యూజేఎఫ్ 19వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ నంద్యాల జిల్లా కన్వీనర్ జి మద్దయ్య యాదవ్, నంద్యాల నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు మాదాల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఏ జగన్ మోహన్, సహాయ కార్యదర్శి ఇక్బాల్ హుస్సేన్, ఆంధ్రప్రభ ఇన్చార్జి నాగవర్ధన్ రెడ్డి, నాయకులు సోమశేఖర్, సుబ్బరాయుడు, కిరణ్, శేఖర్ యాదవ్, కుమారస్వామి, జాకోబ్, వెంకట్, గంటల గిరి, గోపాజి సత్యమన్న తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు సంతాన సాఫల్య వ్రత పూజ





**పాణ్యం,నవంబర్ 5, పల్లె వెలుగు:**

మండల పరిధిలోని ఎస్,కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం క్షేత్రంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని స్వామి వారి సన్నిధిలో బుధవారం సంతాన వ్రత పూజ నిర్వహించడం జరిగిందని ఆలయ ప్రధాన అర్చకులు నారాయణ స్వామి, సురేష్ స్వామి,ఆలయ కార్యనిర్వాహణ అధికారి రామకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివాహం జరిగి సంతానం లేని మహిళలకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో సంతాన వ్రత పూజ నిర్వహించి, సుమారు 2800 మంది మహిళలకు పైగా ఒడి బియ్యం,పసుపు కుంకుమలు సౌభాగ్యం తో వర్ధిల్లాలని దీవించడం జరిగిందన్నారు.కంపమల్ల వంశీయుడైన నాగ పుల్లయ్య శర్మ,వీరయ్య శర్మ ఆధ్వర్యంలో గత 8 సంవత్సరాలుగా ఈ సంతాన వ్రత పూజను నిర్వహించడం జరుగుతుందన్నారు.వేకువజామునే కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామివారికి సర్పసూక్తంతో పంచామృతాభిషేకము లు,అర్చనలు,విశేష పూజలు నిర్వహించడం జరిగిం దన్నారు.కార్తిక పౌర్ణమి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారీ పూజల్లో పాల్గొనడం జరిగింది.స్వామి వారి సన్నిధిలో భక్తుల సౌకర్యార్థం శాంతిరాం హాస్పిటల్ వారి సహకారంతో హెల్త్ క్యాంపు సెంటర్ ఏర్పాటు చేశారు.దేవస్థానం ఆధ్వర్యంలో ఉచిత అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేవస్థాన పరిధిలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సీఐ,కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి,శిక్షణ ఎస్ఐ ధనుంజయ్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు కిట్టయ్య స్వామి,శరభయ్య స్వామి,రోహిత్ స్వామి,గణేష్ స్వామి, మిలిటరీ సుబ్బారెడ్డి, ఆలయ సిబ్బంది. నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులతో జిల్లా రవాణా శాఖ అధికారి జివి శివారెడ్డి, ఉప జిల్లా విద్య అధికారి శంకర్ ప్రసాద్ తో సమావేశం.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



రవాణా కమిషనర్ వారి ఆదేశాల మేరకు, నంద్యాల పట్టణ పరిధిలోని విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులతో జిల్లా రవాణా శాఖ అధికారి జి.వి. శివారెడ్డి మరియు ఉప జిల్లా విద్యా అధికారి శంకర్ ప్రసాద్ కలిసి జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి జి.వి. శివారెడ్డి మాట్లాడుతూ విద్యాసంస్థలకు చెందిన బస్సులు, వ్యాన్ల వంటి వాహనాలు నడపేటప్పుడు పాటించవలసిన రోడ్డు భద్రతా నియమాలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదం సంభవించినప్పుడు విద్యార్థుల రక్షణ కోసం అనుసరించవలసిన చర్యలు, వాహనాల్లో తప్పనిసరిగా అమర్చవలసిన భద్రతా పరికరాలపై విపులంగా అవగాహన కల్పించారు.ఉప జిల్లా విద్యా అధికారి శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యాసంస్థల యాజమాన్యం రవాణా శాఖ సూచనలను కచ్చితంగా పాటించాలన్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను అనుసరించి విద్యార్థులను పాఠశాలకు సురక్షితంగా తీసుకురావడం, తిరిగి వారి గమ్యస్థానాలకు భద్రంగా చేర్చడం విద్యాసంస్థల యాజమాన్యానికి పూర్తి బాధ్యత అని సూచించారు. ఈ సమావేశంలో మోటార్ వాహన తనిఖీ అధికారి జి. శ్రీకాంత్, సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారి జి. సుబ్బయ్య అలాగే నంద్యాల పట్టణంలోని వివిధ విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## పీఎంజేవీకే పనుల కోసం

# రూ.203.69 కోట్లు విడుదల

-రాష్ట్రంలో మైనారిటీల వికాసానికి "జన్ వికాస్" ద్వారా విస్తృత మౌలిక వసతులు
-చంద్రబాబు నాయకత్వంలో కేంద్ర పథకాల సమర్ధ వినియోగం
-రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి



**అమరావతి. నవంబరు 05 . (పల్లె వెలుగు ):**

రాష్ట్రంలో ప్రధానమంత్రి జన్ వికాస కార్యక్రమం (పీఎంజేవీకే) ద్వారా మైనారిటీల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పనుల కోసం రూ.203.69 కోట్లు మొత్తాన్ని కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్ర బడ్జెట్ 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మైనారిటీ సంక్షేమం కోసం కేటాయించిన బడ్జెట్ లో పీఎంజేవీకే కింద రూపొందించిన పనులు, అభివృద్ధి ప్రణాళిక, ఆర్థిక తోడ్పాటు, తదితర వాటి పూర్తికి రూ. 203.69 కోట్లు మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసిందని మంత్రి పేర్కొన్నారు. మైనారిటీలు ఎక్కువగా ఉండే ప్రాంతాల అభివృద్ధి, సమస్యలను పరిష్కరించడానికి కేంద్రం నేతృత్వంలో, రాష్ట్రాల భాగస్వామ్యంతో పీఎంజేవీకే పథకాన్ని అత్యంత పటిష్టంగా, పారదర్శకంగా అమలు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, కేంద్ర మైనారిటీ పథకాలను కూడా సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా మైనారిటీ వర్గాల సంక్షేమానికి కార్యాచరణ బద్దంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు. కేంద్రం నిధులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సమన్వయంతో ముందుకు సాగడంలో భాగంగానే 2025-2026 ఆర్థిక సంవత్సరంలో పీఎంజేవీకే పనుల కోసం నిధులు విడుదల చేయడం తో విస్తృత మౌలిక వసతుల కల్పనకు అవకాశం కలుగుతుందని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.

# వరి పంటల పరిశీలన... రైతన్నలకు సూచనలు వెల్లడి...

- మెకడోన, చిన్నతుంబలం గ్రామంలో వరి పంటలను పరిశీలించిన కేవీకే బనవాసి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.రాఘవేంద్ర చౌదరి...
- కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని సుచరిత, ఏఇవో నజ్రిన్, విఏఏ హరి తేజ, రామేశ్వరీ, రైతులు పాల్గొన్నారు...
- రైతులకు వరి పంట సంరక్షణపై సూచనలు వెల్లడి...

**( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం నవంబర్ 05 :-**

మండల పరిధిలోని మేకడోన, చిన్నతుంబలం గ్రామంలో బుధువారం కేవీకే బనవాసి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.రాఘవేంద్ర చౌదరి వరి పంటలను పరిశీలించారు... ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని సుచరిత, ఏఇవో నజ్రిన్, విఏఏ హరి తేజ, రామేశ్వరీ, రైతులు పాల్గొన్నారు... అనంతరం రైతులకు వరి పంటల సంరక్షణపై వివిధ రకాల సూచనలు వెల్లడించారు... కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ క్రింద తెలుపబడిన సూచనలను రైతన్నలు తప్పకుండ పాటించాలన్నారు.





**- సుడి దోమ వల్ల కలిగే నష్టాలు...**

1. పెద్ద పురుగులు, పిల్ల పురుగులు వరి దుబ్బుల మొదళ్ళలో చేరి రసాన్ని పీలుస్తాయి.
2. అందుచేత ఆకులు తెల్లగా ఎండిపోయినట్లు కనిపిస్తాయి. క్రమేపి మొక్కలు మొత్తం ఎండిపోతాయి మొక్కలు సుడులు సుడులుగా పొలంలో అక్కడక్కడ ఎండిపోతాయి. అందుచేత దీనిని " సుడి తెగులు" అని అంటారు.
3. పురుగు మొదట్లో పొలంలో అక్కడక్కడ అశించి ఒక వలయం ఆకారంలో పంటను నాశనం చేస్తుంది.
4. ఈ పురుగు గ్రేసి స్టంట్, రేజ్డ్ స్టంట్ అనే వైరస్ తెగుళ్ళను కూడా వ్యాపింపజేస్తుంది.

**- నివారణ చర్యలు...**

1. ప్రతి 2 మీటర్ల కు 20 సెంటీ మీటర్ల బాటను వదలాలి దీనినే అల్లేస్ అంటారు
2. అధిక నత్రజని వాడకాన్ని తగ్గించి సమతుల్య ఎరువుల నిర్వహణ చేయాలి.
3. రసాయనిక పురుగు మందులైన ఇమిడాక్లోప్రిడ్ 0.4 మి.లీ, ఫిప్రోనిల్ 1.0 మి.లీ, బుప్రోఫెజిన్ 2.0 మి.లీ, పైమెట్రోజిన్ 0.25గ్రా, డైనోటెఫ్యూరాన్ 0.3 గ్రా, థయోథినాక్స్ ం ఫ్లొనికామిడ్ 0.4 మి.లీ, ఎస్ఫెన్వాలరేట్ 5 ఈసీ ను 1.0 మి.లీ, డైనోటెఫ్యూరాన్ ం పైమెట్రోజిన్ 0.26 గ్రా ఒక లీటరు నీటికి మందులను మార్చి మార్చి ఆకులు బాగా తడిచే విధంగా పిచికారి చేయడం వలన సమగ్రవంతంగా నివారించవచ్చు అని తెలిపారు...

# యువతలోని ప్రతిభను ప్రదర్శించడానికి చక్కని అవకాశం.

యువత ప్రతిఅవకాశాన్ని అందిపుచ్చుకోవాలి.
జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.
దేశ అభివృద్ధిలో యువతదే ప్రధాన పాత్ర : ఎంపీ బైరెడ్డి శబరి.





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.:**

యువతలోని ప్రతిభను వెలికితీయడానికి యువజనోత్సవాలు ఒక సువర్ణావకాశమని, యువత తాము నైపుణ్యం కలిగిన రంగాల్లో ప్రతిభను ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. బుధవారం నంద్యాల రామకృష్ణ డిగ్రీ, పిజి కళాశాల ఆడిటోరియంలో జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా యువజనోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ జి. రాజకుమారి, నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, సెట్కూరు సీఈఓ డా. కె. వేణుగోపాల్, కళాశాల చైర్మన్ జి. రామకృష్ణారెడ్డి, డైరెక్టర్ ప్రగతి, టిడిపి నాయకుడు ఎన్.ఎం.డి. ఫిరోజ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని యువతలోని సృజనాత్మకత, ప్రతిభ, నాయకత్వ లక్షణాలను వెలికితీయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం యువజనోత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తోందని తెలిపారు. వ్యాసరచన, వాక్చాతుర్యం, పెయింటింగ్, నృత్యం, గానం, జానపద కళలలో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. యువతకు వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని, ఇదే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఉద్దేశమని అన్నారు. విద్యార్థి దశలో ఎదురయ్యే గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించడం ద్వారా జీవితంలో విజయపథంలో ముందుకు సాగవచ్చున్నారు. జిల్లాలో ఎక్కువ మంది వ్యవసాయ ఆధారిత కుటుంబాల నుంచే ఉన్నందున, విద్యార్థులు తమ నైపుణ్యాలను సమాజానికి ఉపయోగపడే విధంగా మలచుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబం నుండి కనీసం ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పమని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ, వారిలో నేర్చుకునే తపనను పెంపొందించాలన్నారు.

ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ, దేశ అభివృద్ధిలో యువత ప్రధాన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. యువత సాంప్రదాయ విలువలను కాపాడుకుంటూ ఆధునికతను అంగీకరించాలన్నారు. మహిళా క్రికెట్ జట్టు ఇటీవల వరల్డ్ కప్ గెలిచి దేశ గౌరవాన్ని నిలబెట్టిందని, యువత వారిని ఆదర్శంగా తీసుకొని తమ తమ రంగాల్లో ప్రతిభ చూపాలని పిలుపునిచ్చారు. అంతకుముందు పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

## పుణ్యక్షేత్రాలు కిటకిట

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 5:**



కార్తీక పౌర్ణమి సందర్భంగా బండి ఆత్మకూరు మండలంలోని వివిధ పుణ్యక్షేత్రాలు భక్తులతో కితకిటలాడిపోయాయి. వేకువ జామునే భక్తులు పుణ్యక్షేత్రాలకు చేరుకొని స్నానాలు ఆచరించి దైవ దర్శనం చేసుకున్నారు. ఓంకార పుణ్యక్షేత్రంతో పాటు పడమర కాలువ గ్రామంలోని శివ నంది విష్ణునంది శివాలయాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాదేవునికి పూజలు చేసి స్వామి కృపకు పాత్రులయ్యారు. కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తుల రద్దీకి అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తగిన పోలీసులతో ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఆదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం జావళి మండల పరిధిలో ఉన్న శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. భక్తుల భద్రత కొరకు ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను ఏఎస్పీ పరిశీలించారు. క్యూలైన్లు జ్వాలా తోరణం జరుగు ప్రదేశాలలో తోపాటు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పుణ్యస్నానాలకు ఆచరించడానికి వచ్చే భక్తులు పోలీసు వారు హెచ్చరికలు సూచనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. కోనేరు వద్ద చిన్నపిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని అన్నారు పోలీసులు సూచించే సూచనలు హెచ్చరికలు ప్రజల రక్షణ భద్రత కొరకేనని గ్రహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జావలి వెంట నంద్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ ఆలయ చైర్మన్ చిన్నారెడ్డి తో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

చౌడేశ్వరి ఆలయంలో వనభోజనం

బండి ఆత్మకూరు లోని శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా వనభోజన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా మహిళలే వనభోజన కార్యక్రమాలను ఏర్పాటు చేసుకుంటూ ఉన్నారు. ఈ సందర్భంగా భక్తులు గ్రామ ప్రజలు ముందుగా చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## పాదయాత్రను జయప్రదం చేయండి

**-సిపిఎం**

**ఆదోని రూరల్ పల్లె వెలుగు నవంబర్ 5**




మెలిగనూరు దగ్గర తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మించాలని, వేదవతి ప్రాజెక్టును తక్షణమే పూర్తి చేయాలని ఆదోని మండలానికి సాగునీరు మరియు త్రాగునీరు అందించి వలసలు అరికట్టాలని, ఉపాధి కల్పించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో నవంబర్ 9 వ తేదీన పెద్ద తుంబలం నుండి పాదయాత్ర ప్రారంభమై నవంబర్ 10 వ తేదీన సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాతో ముగిస్తుందని ఈ పాదయాత్ర మరియు మహాధర్నాకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే లింగన్న పిలుపునిచ్చారు. ఆదోని మండలం లో నాలుగు గ్రామాలకు మాత్రమే ఎల్ఎల్సీ కాలువ ద్వారా సాగునీరు అందుతుందని మిగతా 40 గ్రామాలు మొత్తం వర్షం పై ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్నారని ప్రతి ఏటా వర్షాభావం లేదా అధిక వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఈ ప్రాంతానికి తక్షణమే సాగునీరు అందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అలాగే మండలంలో త్రాగునీరు మరియు రోడ్లు విద్యా వైద్యం ఇతర మౌలిక సదుపాయాల సమస్యలు చాలా ఉన్నాయని ఈ సమస్యలన్నింటిని పరిష్కరించాలని కోరుతూ పాదయాత్ర మరియు మహదరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారంఆదోని మండలంలో పాండవగల్ గ్రామంలో ఉదయం ఆటో జాత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు రామాంజనేయులు, మండలనాయకులు పాండురంగ, అయ్యప్ప, మునిస్వామి, శాఖ కార్యదర్శిలు అనీఫ్ భాష గోవిందు, కర్ణ, పార్టీ సభ్యులు రంగనాథ్, హనుమంత రెడ్డి, హుసేని, తాయన్న, నర్సిరెడ్డి గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఆటో జాత జాలిమంచి, దొడ్డనకేరి, కొత్తూరు, మాంత్రికి, పెసల బండ, సుల్తానాపురం, కపటి, నాగలాపురం, నెట్టేకల్లు, చిన్నపెండేకల్లు, పెద్ద పెండేకల్లు, ఆరెకల్లు, బైచిగేరి గ్రామాలలో కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు.

## కత్తెర గండ్లలో భక్తాదులకు అన్నదానం..

దాతలు మన్నూరు
చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి
ఉపాధ్యాయులు ఇండ్ల రామకృష్ణారెడ్డి

**కాశినాయన నవంబర్ 5 (పల్లె వెలుగు )**



కాశినాయన మండలం కత్తెర గండ్ల గ్రామంలో వెలసిన శ్రీ బాల త్రిపుర సుందరిదేవి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా దాతలు మన్నూరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మన్నూరు రామ్మోహన్ రెడ్డి,ఉపాధ్యాయుడు ఇండ్ల రామకృష్ణారెడ్డి అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసులు పాల్గొన్నారు. పోరుమామిళ్ల వెంకటేశ్వర స్వామి దేవాలయం పురోహితుడు కిషోర్ శర్మ ఆధ్వర్యంలో సత్యనారాయణ వ్రతం జరిపించారు. దాతలు మన్నూరు రామ్మోహన్ రెడ్డి,ఇండ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గురు పౌర్ణమి సందర్భంగా భక్తాదులకు అన్నదానాన్ని ఏర్పాటు చేయడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని పరమేశ్వరుని ఆశీస్సులు అందరికి ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, శివ స్వాములు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో వన్ స్టాప్ సెంటర్‌కు శంకుస్థాపన







**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల జిల్లాకు వన్ స్టాప్ సెంటర్ మంజూరైందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ తెలిపారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ఆవరణలో 60 లక్షల రూపాయలతో నిర్మించనున్న వన్ స్టాప్ సెంటర్ భవనానికి మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం వన్ స్టాప్ సెంటర్” పథకం కింద దేశవ్యాప్తంగా మహిళల రక్షణ, సహాయం, పునరావాసం కోసం సెంటర్లను ఏర్పాటు చేస్తోందని, ప్రస్తుతం నంద్యాల జిల్లా కూడా ఆ జాబితాలో చేరడం గర్వకారణమని తెలిపారు.

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, నంద్యాల వన్ స్టాప్ సెంటర్ నిర్మాణానికి రూ. 60 లక్షల నిధులు కేటాయించగా, నిర్మాణ బాధ్యతను ఏపీఎంఎస్ఐడీసీ (%ూూామీ×ణజ%) ఏజెన్సీకి అప్పగించామని తెలిపారు. ఈ సెంటర్ ద్వారా బాధిత మహిళలు మరియు బాలికలకు ఆరోగ్య సేవలు, న్యాయ సలహాలు, చట్టపరమైన సహాయం, మానసిక కౌన్సిలింగ్, తాత్కాలిక వసతి వంటి ఐదు రకాల సమగ్ర సేవలను ఒకే చోట అందించనున్నట్లు వివరించారు. వన్ స్టాప్ సెంటర్ లక్ష్యం మహిళలపై జరిగే హింసా సంఘటనలలో బాధితులకు తక్షణ సహాయం అందించడం, వారికి మానసిక ధైర్యం, చట్టపరమైన రక్షణ, మరియు అవసరమైన వైద్యసహాయం అందించడమేనని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా బాధిత మహిళల తరలింపు మరియు అత్యవసర సేవల నిమిత్తం ఉపయోగించే వాహనానికి మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ అధికారి లీలావతి, జిల్లా అధికారులు, మహిళా సంక్షేమ విభాగ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై సమావేశం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :**





కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్లు సౌకర్యవంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అందరికీ అందుబాటులో ఉండే విధంగా అదనపు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కర్నూలు నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న 258 పోలింగ్ కేంద్రాలకు అదనంగా మరో 60 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు రూపొందించిన ప్రతిపాదనలపై చర్చించామన్నారు. గత అనుభవాల ఆధారంగా ఓటర్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, ఒక్కో పోలింగ్ బూత్‌లో 1,200 మంది ఓటర్ల వరకు మాత్రమే ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో అధికారులు, బీఎల్వోలు సంయుక్తంగా 60 నూతన పోలింగ్ బూత్‌లు, 11 పోలింగ్ కేంద్రాల పేర్ల మార్పులు, 25 పోలింగ్ కేంద్రాల లొకేషన్ మార్పులు గుర్తించినట్లు వెల్లడించారు.

ఈ ప్రతిపాదనలను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారని, అందరి ఆమోదంతో ఈ మూడు అంశాలకు సంబంధించిన ప్రతిపాదనలను ఎన్నికల సంఘానికి పంపనున్నట్లు ఆర్వో తెలిపారు.

అదే విధంగా ఓటర్లు 18 ఏళ్లు పూర్తయినవారు నూతన ఓటు కోసం ఫారం-6, చనిపోయిన ఓటర్ల తొలగింపు కోసం ఫారం-7, ఓటరు కార్డు సవరణ కోసం ఫారం-8 దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అన్ని రాజకీయ పార్టీలు నూతన బీఎల్ఏ జాబితాను పార్టీల వారీగా సమర్పించాలని కోరారు.

ఓటరు వివరాల తనిఖీ కోసం వెబ్‌సైట్ ద్వారా తనిఖీ చేసుకోవచ్చు. ఫారం 6, 7, 8 కోసం స్థానిక బీఎల్వోను సంప్రదించాలి.

ఈ కార్యక్రమంలో కర్నూలు అర్బన్ తహసిల్దార్ రవి కుమార్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# 1వ వార్డులో త్రాగునిటీ సమస్యను పరిష్కరించిన “ సర్పంచ్ “







**- పెద్దకడుబూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మాల రామాంజినేయులు...**

**- సర్పంచ్ కు మరియు పంచాయతీ కార్యదర్శికి శాలువా పూలమాలాలతో సన్మానించిన కాలనీ వాసులు...**

( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం నవంబర్ 05 :- పెద్దకడబూరు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో ఒకటో వార్డు నందు, చాలా రోజుల నుంచి త్రాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అయితే ఈ 1వ వార్డులోని ప్రజలకు... శాశ్వత పరిష్కారం దిశగా సర్పంచ్ రామాంజినేయులు మరియు పంచాయతీ కార్యదర్శి సాయితేజ అందుకు తగిన చర్యలు చేపట్టారు. ఈ వార్డులో రెండు కొత్త వాల్స్ పెట్టి బైపాస్ లైన్ వేయడం ద్వారా వార్డు ప్రజలకు సమృద్ధిగా నీళ్లు అందేటట్టుగా పైపులైను వేయించడం జరిగింది... దింతో నేటికీ 1వ వార్డులోని ప్రజలకు త్రాగునిటీ సమస్య లేకుండా పరష్కారం లభించింది... సమస్యను పరిష్కరించి ప్రజలకు త్రాగునిరు అందించిన సర్పంచ్ రామాంజినేయులు కు మరియు పంచాయతీ కార్యదర్శి సాయితేజా కు బుధవారం శాలువా పూలమాలాలతో కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు... చాలా రోజుల త్రాగునిటీ సమస్యను పరిష్కరించడం సంతోషకరంగా ఉందని, వార్డు ప్రజలు హర్షం వ్యక్త పరిచారు... కార్యక్రమంలో అర్లప్ప, షాంసన్, రాజు, అనిల్ మరియు తదితరులు పాల్గున్నారు...

## డబ్బులకు టికెట్లు అమ్ముకునే సంస్కృతి తెలుగుదేశం పార్టీది కాదు..

**-రాష్ట్ర మంత్రి టీజీ భరత్**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

తెలుగుదేశం పార్టీకి కానీ టీజీ కుటుంబానికి కానీ డబ్బులకు టికెట్లు అమ్ముకోవాల్సిన అవసరం లేదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కార్పొరేటర్ ఎన్నికల్లో పార్టీకి డిపాజిట్లు ఇస్తేనే టికెట్లు ఇస్తారన్న పుకార్లపై ఆయన ఘాటుగా స్పందించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు ఎవ్వరూ నమ్మొద్దని ఆయన తెలిపారు. వార్డుల్లో సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల్లో నమ్మకం పొందిన వారికే టికెట్లు కేటాయిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇదే విషయాన్ని ఇప్పటికే నాలుగైదు సార్లు సమావేశాల్లో నాయకులు, కార్యకర్తలకు స్పష్టంగా అర్థమయ్యేలా చెప్పినట్లు తెలిపారు. కార్పొరేటర్ టికెట్ ఇచ్చే ముందు సర్వేలు చేయించి అందులో మొదటి స్థానంలో ఉన్న వారికే టికెట్ కేటాయింపు జరుగుతుందన్నారు. కార్పొరేటర్‌గా పోటీ చేసేందుకు అర్హత డబ్బు ఎంత మాత్రం కాదని, ప్రజల మనసు గెలిచిన వారికే టికెట్లు ఇస్తామని, ఇందులో ఎలాంటి మార్పు ఉండదన్నారు. నాయకులు, కార్యకర్తల్లో గందరగోళం సృష్టించేందుకు పనికట్టుకొని ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తుంటారని మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు మాటలు నమ్మొద్దని పార్టీ నాయకులు, కార్యకర్తలకు మంత్రి టీజీ భరత్ చెప్పారు. నాయకులందరూ ప్రజల సమస్యలు, వార్డులో అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని ఆయన కోరారు.

## రోజా-1 పీహెచ్‌సీలో 'టీకాల స్పెషల్ ఆడిట్'!

**డా. ఉమా ఆకస్మిక తనిఖీ: రిఫ్రిజిరేటర్లు, రికార్డులు పరిశీలన**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :**



టీకా కార్యక్రమం ఎంత పక్కాగా జరుగుతోందో తెలుసుకోవడానికి జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్. ఉమా రోజా-1 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (యూపీహెచ్‌సీ) తనిఖీ చేశారు.
ఇది కేవలం తనిఖీ కాదు, టీకాల నిల్వలపై జరిగిన ఒక 'స్పెషల్ ఆడిట్' అనే చెప్పాలి.

**చల్లగా ఉందా? స్టాక్ ఉందా?**

ముఖ్యంగా, టీకాలను నిల్వ చేసే శీతలీకరణ యంత్రాలు, ఐఎల్‌ఆర్, డీ ఫ్రీజర్‌లు సరిగ్గా పనిచేస్తున్నాయో లేదో స్వయంగా పరిశీలించారు. టీకాల స్టాక్ వివరాలను అడిగి తెలుసుకుని, దస్త్రాల్లోని సంఖ్యకు నిల్వకు సరిపోతోందో లేదో చెక్ చేశారు.

**ఇకపై ఆలస్యం లేదు!**

ఈ సందర్భంగా, 0-5 సంవత్సరాల పిల్లలకు, గర్భిణీలకు టీకాలు వేసిన వెంటనే ఆ వివరాలను %ఖ-ఔఱఆ% మరియు ఆర్‌సిహెచ్ పోర్టల్ నందు అప్‌లోడ్ చేయాలని ఆరోగ్య కార్యకర్తలను డాక్టర్. ఉమా ఆదేశించారు. "టీకాలు వేశాక, రికార్డుల్లో రాయడం మరవద్దు, ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం అస్సలు మానవద్దు" అని ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు సూచించారు. మాతా శిశు సంరక్షణ కార్డులలో కూడా అన్ని వివరాలు నమోదు చేయాలని స్పష్టం చేశారు.

అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అధికారి, సిబ్బందికి పలు ముఖ్య సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. ఫాతిమా, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్త్ అండ్ హెల్త్ బాధితుల బ్యాంకు ఖాతాలపై విచారణ

**బ్యాంకు వద్ద గుమి గూడిన బాధితులు**

**దొర్నిపాడు నవంబర్ 5 పల్లె వెలుగు న్యూస్ :**






మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామానికి చెందిన బాచిరెడ్డి వీరారెడ్డి ఆయన అల్లుళ్లు రాజారెడ్డి మహేశ్వర్ రెడ్డి ,తమ్ము నీ కుమారుడు శ్రీకాంత్ రెడ్డి లు పెట్టిన హెల్త్ అండ్ హెల్త్ కంపెనీ అని నమ్మి కోట్ల రూపాయలుమోసపోయిన బాధితుల బ్యాంకు ఖాతాలపై బుధవారం సిఐ మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై రామిరెడ్డి సిబ్బంది యూనియన్ బ్యాంకు లో విచారణ చేపట్టారు, ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ విజయకుమార్ మాట్లాడుతూ పోలీసు వారికి సహకరించి బాధితుల ఖాతాల వివరాలను వివరించామన్నారు, పోలీసు వారు అడిగిన వీ,టి,ఆర్ నెంబర్ ప్రకారము వీరారెడ్డి బాధిత ఖాతాదారులు ఎవరి అకౌంటుకు ఎంత డబ్బు పంపారు, ఎప్పుడు కట్టారు, ఎన్ని కట్టారు, ఎన్ని నెలల జీతాలు వచ్చినవి ,ఇంకా ఎంత రావాలి, అనే వివరాలను పోలీసు వారికి వెల్లడించమన్నారు విచారణలో పోలీస్ సిబ్బంది బ్యాంక్ సిబ్బంది బాధితులు పాల్గొన్నారు.

# విచారణతో కాలయాపన చేస్తే ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతాం,,,,,

**విద్యార్థి దగ్గర నుండి వసూలు చేసిన డబ్బులను తిరిగి చెల్లించాలి.,,,,,**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 5**





ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని సోమప్ప జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అక్రమ డబ్బులు వసూలుపై బుధవారం రోజు విచారణకు వచ్చిన జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ ను ఎస్ఎఫ్ఐ నాయకులు కలిశారు. అనంతరం పట్టణ అధ్యక్షులు రాము మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రతి విద్యార్థికి 15000 రూపాయలు తల్లికి వందనం ఇస్తామని చెప్పిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నరలోకేష్ ప్రభుత్వ పాఠశాలల మెయింటెనెన్స్ కోసమని చెప్పి తల్లికి వందనంలో 2వేల రూపాయలు కోతవిధించారు. కాని ఎమ్మిగనూరులోని మచాని సోమప్ప బాలికల పాఠశాలలో మాత్రం మెయింటెనెన్స్ పేరుతో ఎక్కడెక్కడ నుండో ఇక్కడ చదువుకోడానికి వచ్చిన పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల నుండి గత కొన్ని సంవత్సరాలగా డబ్బుకు వాసులు చేయటం వాటిని ఇష్టానుసారంగా ఖర్చులు పెట్టడం ఈ పాఠశాలకు అన్నవాయితీగా మారిందని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా చేరిన 850 మంది విద్యార్థినీల దగ్గర రూ.150 చొప్పున ఎలాంటి రశీదు లేకుండా వసూలు చేయడం, ఈ సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసుకొని కళాశాలలో చేరడానికి టి సి కోసం వచ్చిన 700 మంది విద్యార్థుల నుండి రూ.100 చొప్పున దాదాపు 1.97 లక్షలు వసూలు చేయటం చూస్తుంటే ప్రభుత్వ పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం కనీస మౌలిక వసతుల కోసం కూడా నిధులు కేటాయించలేకపోవడం చూస్తుంటే ప్రభుత్వ విద్య పైన రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పాఠశాలకు తక్షణమే మౌలిక వసతుల కోసం నిధులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు అలాగే విద్యార్థులు దగ్గర నుండి అక్రమంగా వసూలు చేసి ఇష్టానుసారంగా ఖర్చులు చేసిన ప్రధానోపాధ్యాయులైనా కే. కృష్ణమూర్తి పై పూర్తిస్థాయిలో విచారణ చేసి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.లేని పక్షంలో విద్యార్థులతో కలసి ప్రత్యక్ష ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు దేవాన్ష్, వినోద్, యుగేందర్, రామాంజిని తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన వైద్యశాలను జిల్లాలో ఆదర్శ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతాం.

**మంత్రి ఎన్ఎండి ఫరూక్.**
**రోగులకు మెరుగైన వైద్య సేవలు, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి.**
**కలెక్టర్ రాజకుమారి గణియా.**
**అత్యవసర పరికరాల కోసం ఎంపీ ల్యాడ్స్ నిధులు వినియోగం :ఎంపీ బైరెడ్డి శబరి.**





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ప్రతిరోజు సుమారు 1500 మంది రోగులు వస్తున్న నంద్యాల ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు అన్ని మౌలిక సదుపాయాలు, ఆధునిక వైద్య పరికరాలు, మెరుగైన చికిత్సా సేవలు అందించాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ ఆదేశించారు. బుధవారం ప్రభుత్వ సర్వజన వైద్యశాల కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా అధ్యక్షతన జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో మంత్రి ఫరూక్, ఎంపీ బైరెడ్డి శబరి, కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ఆసుపత్రిలోని మౌలిక సదుపాయాల లోపాలు, వైద్య సిబ్బంది కొరత, పారిశుద్ధ్యం, మానవ వనరులు, పరికరాల అవసరం తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లాలోనే ఆదర్శ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆసుపత్రి ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించనున్నట్లు స్పష్టం చేశారు. ఆసుపత్రి ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను ఆధునీకరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని, గతంలో క్రిటికల్ కేర్ యూనిట్‌కు భూమిపూజ చేసినట్లు గుర్తుచేశారు. అదేవిధంగా మహిళల భద్రత, రక్షణ కోసం వన్ స్టాప్ సెంటర్ నిర్మాణానికి కూడా ఈరోజు భూమిపూజ నిర్వహించినట్లు తెలిపారు. ఆసుపత్రిలో డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది కొరతను తక్షణమే గుర్తించి, త్వరగా భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి ప్రకటించారు. ఆసుపత్రిలో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా జరిగే ఆపరేషన్లు ఎక్కువగా ఉంటే, ఆసుపత్రి అభివృద్ధికి అంతగా నిధులు సమకూరుతాయని చెప్పారు. ఆ నిధుల ద్వారానే ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. సిజేరియన్ ఆపరేషన్లు అధికంగా జరుగుతున్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలనీ, అనవసర సిజేరియన్ ఆపరేషన్లపై జిల్లా వైద్య శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఆసుపత్రి పరిసర ప్రాంతాల డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా మాట్లాడుతూ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో బెడ్ సామర్థ్యం, వైద్య విద్యార్థుల సౌకర్యాలు, వైద్య పరికరాల లభ్యత, సిబ్బంది ఖాళీలు వంటి అంశాలపై సమీక్షించామని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణకు కొత్త ఏజెన్సీని కేటాయించామని, సెక్యూరిటీ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా వచ్చిన నిధులను ఆసుపత్రి అభివృద్ధికి వినియోగిస్తున్నామని తెలిపారు. ఆసుపత్రిలో టెక్నీషియన్ల కొరత, పరికరాల అవసరం, సిఎస్ఆర్ మరియు ఎంపీ ల్యాడ్స్ నిధుల వినియోగంపై నిర్ణయాలు తీసుకున్నట్లు వివరించారు. ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ, ఆసుపత్రిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే గర్భంలో గర్ల్ బేబీల అబార్షన్లు ఎక్కువగా జరుగుతున్నాయన్న అంశంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, వాటిని నియంత్రించేందుకు కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు.

**సమావేశంలో ఆమోదించిన అంశాలు.**

గత ఏప్రిల్‌లో జరిగిన సమావేశం నుండి ఇప్పటివరకు అభివృద్ధికి ఖర్చు చేసిన వివరాలను పరిశీలించి ఆమోదం.

పాత డీజిల్ బిల్లుల బకాయిలకు రూ.97,500/- చెల్లింపుకు ఆమోదం.

ఎంసిహెచ్ బ్లాక్‌లో రోటరీ క్లబ్ సహకారంతో ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ఆమోదం.ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల భర్తీకి ప్రతిపాదనలను పైఅధికారులకు సమర్పిస్తాం.

ఐదు లక్షల రూపాయల లోపు పరికరాలను కలెక్టర్ నిధుల ద్వారా, ఐదు లక్షల దాటిన పరికరాలను ఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా సమకూర్చే నిర్ణయం.

సంబంధిత ఏజెన్సీ సహకారంతో మహాప్రస్థానం వాహనాలు సమకూర్చే నిర్ణయం.

ప్రభుత్వ పథకం కింద ఏర్పాటు చేస్తున్న తృప్తి క్యాంటీన్‌ను నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించనున్నట్లు ప్రకటించారు.

# స్కూల్ లో కార్తీక పౌర్ణమి వేడుకలు..

కోసిగి, నవంబర్ - 05 (పల్లె వెలుగు):





ఆదోని భాష్యం -2 పాఠశాలలో జెడ్‌ఈఓ మాచాని కవిత ఆధ్వర్యంలో బుధవారం కార్తిక పౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రవి ప్రకాష్ మాట్లాడుతూ కార్తిక పౌర్ణమి అతిపెద్ద పండుగ దివ్య వెలుగుల కాంతులలో భాష్యం స్కూల్ పిల్లలు దేవత మూర్తులు విగ్రహాలు రూపాయలతో కూడిన దీపపు వెలిగించగానే చుట్టురా అందమైన ముగ్గు ప్రత్యక్షమవుతుంది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అంజి హెచ్ఎం మహేశ్వరి మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## సర్వజన ఆసుపత్రిలో చెత్త చెదారం .



-రోగులకు దుర్వాసనతో ఇబ్బందులు.




పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణలో చెత్త చెదారం పేరుకుపోవడంతో వెదజల్లుతున్న దుర్గంధముతో రోగులు, బంధువులు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రి భవనం వెనుకభాగంలో ఉంచిన మూడు పెద్ద చెత్త డ్రమ్ములు పూర్తిగా నిండి, పక్కనే చిందరవందరగా చెత్త పేరుకుపోయింది. దాంతో ఆ ప్రాంతమంతా దుర్వాసనతో దుర్భరంగా ఏర్పడి రోగులకు వారి బంధువులకు అసౌకర్యంగా ఏర్పడింది.

రోగాల బారిన పడినవారు చికిత్స కోసం ఆసుపత్రికి వస్తే, ఇక్కడి దుర్గంధం వల్ల మరిన్ని రోగాలు వస్తాయేమోనని రోగులు వారి బంధువులు భయాందోళన గురవుతున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఇలా చెత్త పేరుకుపోవడాన్ని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

“ప్రభుత్వ ఆసుపత్రి అంటే ప్రజల ప్రాణాలను రక్షించే స్థలం, కానీ ఇక్కడ చెత్త కారణంగా ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే పరిస్థితి నెలకొంది. ఇక్కడి వాసన తట్టుకోలేనంతగా దుర్గంధం వెదజల్లుతుంది . రోజూ ఇక్కడికి వచ్చే రోగులు, సిబ్బంది, అటెండర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు.పలువురు స్థానికులు మాట్లాడుతూ ౨ ఆసుపత్రి ప్రాంగణం ఇలా ఉంటే సాధారణ ప్రజలకు ఏం సందేశం వెళ్తుంది అని ప్రశ్నిస్తున్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు, ఆసుపత్రి నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని, చెత్తను తొలగించి పరిశుభ్రతను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.

## జ్వాలాతోరణం కార్యక్రమానికి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు.



-స్వయంగా హాజరై భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపిఎస్.



పల్లె వెలుగు శ్రీశైలం.:

కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో గంగాధర మండపం వద్ద జరగనున్న జ్వాలాతోరణం కార్యక్రమానికి స్వయంగా హాజరై భక్తుల భద్రత, బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపిఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గుడి పరిసర ప్రాంతాలు, గంగాధర మండపం, క్యూలైన్లు, నంది మండపం తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ జ్వాలాతోరణం కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.అనంతరం భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని ముఖ్యమైన కూడళ్ల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది.

భక్తులు పోలీసు వారి హెచ్చరికలను సూచనలను పాటించి సురక్షితంగా గమ్యస్థానాలు చేరాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

## కోసిగి లో ఘనంగా కార్తిక పౌర్ణమి వేడుకలు

శ్రీ సాయిబాబా కు ప్రత్యేక పూజలు

యాంకర్ పార్ట్



కర్నూలు జిల్లా మండల కేంద్రమైన కోసిగిలో ఘనంగా కార్తీక్ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రమైన కోసిగిలో రోడ్డులో వెలసిన శ్రీ సాయిబాబా దేవాలయంలో గట్టు రమేష్ ఆధ్వర్యంలో
కార్తీక పౌర్ణమి సందర్భంగా శిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి, గ్రామ పురవీధుల్లో సాయిబాబా పల్లకి మహోత్సవం నిర్వహించారు. సాయంత్రం వేళ, దేవాలయ ఆవరణంలో లక్ష దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో

## బీసీ కార్పొరేషన్లకు 'దామాషా' డోస్! రక్షణ చట్టంపై కసరత్తు వేగం
## 1000 కోట్లతో ఆదరణ 3.0 త్వరలో కుట్టుమిషన్ల పంపిణీ: మంత్రి సవిత





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :

బీసీ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, జనాభా దామాషా పద్ధతిలో ఆయా కార్పొరేషన్లకు నిధులు కేటాయించనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత సంచలన ప్రకటన చేశారు. బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం రూపకల్పనకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని, ఇప్పటికే దీనిపై మంత్రులతో సమావేశాలు నిర్వహించామని తెలిపారు.

విజయవాడలోని బీసీ భవన్‌లో 15 కార్పొరేషన్ల చైర్మన్లతో సోమవారం మంత్రి ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

కీలక నిర్ణయాలు:

ఆదరణ 3.0: ?1000 కోట్లతో ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. కుల, చేతివృత్తుల వారికి శాశ్వత ఉపాధి కల్పించడమే లక్ష్యమని, ఆధునిక పరికరాలు అందజేస్తామని తెలిపారు.

కుట్టుమిషన్లు: శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు త్వరలోనే కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నారు.

రిజర్వేషన్లు: చట్టసభల్లో 33 శాతం, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

నిర్వహణ: బీసీ పాలక మండళ్లను ఉత్సవ విగ్రహాలుగా కాకుండా, వాటికి నిధులు, విధులు కేటాయించి బలోపేతం చేస్తామన్నారు.

విద్య: గత ప్రభుత్వం పెట్టిన డైట్ బకాయిలు చెల్లించామని, హాస్టళ్ల మరమ్మతులకు ?80 కోట్లు కేటాయించినట్లు మంత్రి వివరించారు.

## కర్నూలు 'విజయవనం'ను అభివృద్ధి చేస్తాం: కలెక్టర్ డా. సిరి

### కార్తీక వన సమారాధనలో ఉల్లాసంగా గడిపిన జిల్లా అధికారులుబీ ఆట, పాటలతో ఆహ్లాదం





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :

కర్నూలు నగర శివార్లలోని వెంకన్న బావి సమీపంలో ఉన్న విజయవనం (పుల్లయ్య పార్క్) ను పర్యాటక పరంగా మరింత అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు. బుధవారం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక వన మహోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.కలెక్టర్ డా. సిరి మాట్లాడుతూ, ప్రకృతి సౌందర్యం కలిగిన విజయవనం పర్యాటక ప్రాంతమని, కార్తీక మాసంలో వనసమారాధన ఆచరించడం పర్యావరణ పరిరకార్తీక వన సమారాధనలో ఉల్లాసంగా గడిపిన

జిల్లా అధికారులుబీ ఆట, పాటలతో ఆహ్లాదంక్షణకు, ఆధ్యాత్మిక వికాసానికి దోహదపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ పచ్చదనం పెంపొందించే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పర్యాటకులు విజయవనాన్ని సందర్శించాలని ఆమె కోరారు. పని ఒత్తిడిని మరిచి ఆటపాటలు

నిత్యం పని ఒత్తిడిలో ఉండే జిల్లా అధికారులు ఈ వన మహోత్సవంలో కాసేపు వాటిని మర్చిపోయి ఉల్లాసంగా గడిపారు. కలెక్టర్ డా. సిరి, జాయింట్ కలెక్టర్ (జేసీ) నూరుల్ కమర్ సహా జిల్లా అధికారులు వివిధ ఆటల్లో పాల్గొన్నారు.

ఆటల వివరాలు:

లి కలెక్టర్: షటిల్, క్యారమ్, మ్యూజికల్ చైర్స్ ఆటల్లో చురుగ్గా పాల్గొన్నారు.

లి జేసీ: టగ్ ఆఫ్ వార్, షటిల్, క్యారమ్ ఆటల్లో అధికారులతో కలిసి ఆడారు. టగ్ ఆఫ్ వార్, షటిల్ ఆటల్లో జేసీ టీమ్ గెలుపొందింది.

కార్యక్రమం ప్రారంభంలో కలెక్టర్, జేసీ విజయవనంలో మొక్కలు నాటారు. అనంతరం ఉసిరి చెట్టు వద్ద పూజాదికాలు నిర్వహించారు. ఆటల్లో గెలుపొందిన జేసీకి (షటిల్), సాంఘిక సంక్షేమ అధికారి రాధికకి (మ్యూజికల్ చైర్స్), అనురాధ, అగ్నిమాపక శాఖ అధికారికి (బెలూన్



పిక్) కలెక్టర్ తులసి బ్యాగ్ లను బహుమతులుగా ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ కన్సర్వేటర్ బి. వి. కృష్ణమూర్తి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా అటవీ శాఖ అధికారిణి శ్యామల, ఆర్డీఓ సందీప్ కుమార్ సహా పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు





నంద్యాల ప్రతినిధి. నవంబరు 05 . (నంది పత్రిక ):

నంద్యాల భగవత్ సేవా సమాజ్ వారి ఆధ్వర్యంలో రామాలయంలో ఉచిత సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీకమాసంలో వచ్చే తిధులలో పౌర్ణమి తిథికి ఎంతో ప్రాధాన్యత ఉంది.ఈ కార్తీక పౌర్ణమి సందర్భంగా భగవత్ సేవా సమాజ్ సంజీవనగర్ రామాలయంలో ఉచిత సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములు భక్తుల ఎదుట ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సత్యనారాయణ స్వామి వ్రతం స్మార్త పండిట్ యాదవల్లి కార్తికేయ శర్మ అర్చకత్వంలో మరియు భగవత్ సేవా సమాజ్ వారి ఆధ్వర్యంలో జరిగినది. వ్రతమునకు వచ్చిన భక్తజనులుశ్రీ రమా సమేత శ్రీ సత్యనారాయణ స్వామి వారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదములు తీసుకోవడం జరిగినది.అదేవిధంగా సాయంత్రం ప్రదోషకాలంలో సహస్ర దీపాలంకరణ సేవ, పరమేశ్వరులకు ఏక వార రుద్రాభిషేకం, జ్వాలాతోరణం ఎంతో ఘనంగా భగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.వచ్చిన భక్తాదులందరికీ స్వామివారి నైవేద్య ప్రసాద వితరణ జరిగినది.

## రోడ్లు,డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తా :ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి




**పాణ్యం, నవంబర్ 5, పల్లె వెలుగు:**

మండలం పరిధిలోని గోనవరం ఎస్సీ కాలనీలో డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే దృష్టికి ఎస్సీ కాలనీ ప్రజలు తీసుకువెళ్లారు.అకాల వర్షాలు పడుతుండటంతో నీరు ఎక్కడ వెళ్ళుటకు వీలు లేకుండా సిమెంటు రోడ్డుపై నీరు నిలువ చేరి స్థానిక వృద్ధులు, స్కూలుకు వెళ్లే విద్యార్థులు,చిన్న పిల్లలకు చాలా ఇబ్బందికరంగా మారిందని కాలనీ వాసులు తెలిపారు.ఈ నీరు నిలువ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఈ సమస్యను ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరీ కమిటీ సభ్యులు పిడతల దానం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లరు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.వెంటనే స్పందించిన అధికారులు నిలువ ఉన్న నీటిని ఆయిల్ ఇంజన్ సహాయంతో బయటకు పంపినారు.ఈ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరీ కమిటీ సభ్యుడు దేవ దానం కాలనీ ప్రజలకు తెలిపారు.

## జర్నలిస్టులపై దాడులు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.

**రాసిన వార్తలో తప్పు ఏదైనా ఉంటే లీగల్ గా వెళ్ళండి..కానీ దాడులు చేస్తే సహించం.**
**తమిళనాడు, పశ్చిమ బెంగాల్, బీహార్ తరహాలో సీనియర్ జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలి.**
**నంద్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ 19వ వార్షికోత్సవ వేడుకలు..మ**
**జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంస్థ ఏపీడబ్ల్యూజేఎఫ్.. జిల్లా కన్వీనర్ మద్దయ్య.**



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నంద్యాల జిల్లా కన్వీనర్ మద్దయ్య యాదవ్ అన్నారు.. బుధవారం నంద్యాల జిల్లా కేంద్రంలోని( భగత్ సింగ్ కార్యాలయం ) ఏపీ డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా కార్యాలయంలో సంస్థ 19వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీయూడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ మద్దయ్య యాదవ్ హాజరయ్యారు. ముందుగా 19వ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం జిల్లా కన్వీనర్ మద్దయ్య యాదవ్ మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు చేయడం హేయమైన చర్య అని, ఒక జర్నలిస్టు రాసిన వార్తలో ఏదైనా తప్పు ఉంటే లీగల్ గా వెళ్లాలి తప్ప దాడులు చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. మరి ముఖ్యంగా నేటి సమాజంలో జర్నలిజం( జర్నలిస్టుల) పరిస్థితి దయానియంగా ఉందన్నారు. కావున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ జర్నలిస్టులను గుర్తించి తమిళనాడు, పశ్చిమ బెంగాల్, బీహార్ తరహా లో సీనియర్ జర్నలిస్టులకు జర్నలిస్ట్ పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జర్నలిస్టు ముసుగులో అనేక సంఘాలు ఏర్పడ్డాయని, కానీ నిరంతరం జర్నలిస్టు సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంస్థ ఏపీడబ్ల్యూజేఎఫ్ అని గౌరవంగా చెబుతున్నానన్నారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమం కోసం త్వరలో మరిన్ని కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా చేయడానికి రాష్ట్ర కమిటీ కూడా సిద్ధంగా ఉందన్నారు. నంద్యాల జిల్లా కేంద్రం సీనియర్ జర్నలిస్టు పిట్టం నాగవర్ధన్ రెడ్డి( ఆంధ్రప్రభ పీసీ ఇంచార్జి ) మాట్లాడుతూ ప్రస్తుతం చదువుకుంటున్న పిల్లలకు జర్నలిస్ట్ కోటాలో జిల్లా కేంద్రంలోని అన్ని ప్రైవేటు పాఠశాలలు ఉచిత చదువు అందజేయాలని కోరుతున్నామన్నారు. జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి, వారికి గృహాలు నిర్మించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నంద్యాల నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు మాదాల శ్రీనివాసులు(ప్రజాశక్తి), ప్రధాన కార్యదర్శి ఏ జగన్ మోహన్(ఆంధ్రజ్యోతి), సహాయ కార్యదర్శి ఇక్బాల్ హుస్సేన్(పల్లెవెలుగు బ్యూరో), పిట్టం నాగవర్ధన్ రెడ్డి ఆంధ్రప్రభ నంద్యాల ఆర్ సి ఇంచార్జి( సీనియర్ జర్నలిస్ట్ ), తేజ టీవీ నంద్యాల ఇంచార్జి గోపాజి. సత్యం, సీనియర్ ప్రజాశక్తి జర్నలిస్ట్ లు సోమశేఖర్, సుబ్బరాయుడు, నంది ధాత్రిక ఎండి కిరణ్, శేఖర్ యాదవ్, కుమారస్వామి, విజన్ టీవీ ఎం డి జాకోబ్, జనం న్యూస్ బ్యూరో గంటల గిరి, తదితరులు పాల్గొన్నారు..

## ఐఎంఏ మహిళా విభాగం నూతన కార్యవర్గం.





-అధ్యక్షురాలిగా డాక్టర్ మాధవి.
కార్యదర్శులుగా డాక్టర్ సునీత, డాక్టర్ శైలజ.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల ఐఎంఏ మహిళా విభాగ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండు సంవత్సరాల పదవీకాలానికి 38 మంది సభ్యులతో కొత్త బృందం ఏర్పడింది.
మధు చిన్నపిల్లల ఆసుపత్రి నిర్వాహకురాలు, అనస్తీషియా నిపుణులు డాక్టర్ మాధవి అధ్యక్షురాలిగా, డాక్టర్ పెసల సునీత, డాక్టర్ శైలజ కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. కోశాధికారిగా డాక్టర్ హరిత, ఉపాధ్యక్షులుగా డాక్టర్ నాగరేఖ, డాక్టర్ ధనలక్ష్మి, సంయుక్త కార్యదర్శులుగా డాక్టర్ శశికిరణ్, డాక్టర్ శిల్ప, డాక్టర్ సింధుశ్రీ, డాక్టర్ గీతావాణి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా డాక్టర్ రాధిక, డాక్టర్ రజని, డాక్టర్ తనూజ, డాక్టర్ దివ్యతేజ, సహ కోశాధికారులుగా డాక్టర్ లలిత, డాక్టర్ మల్లీశ్వరి ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా అనేక మంది మహిళా వైద్యులు బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర స్థాయి ఐఎంఏ నాయకులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ విజయభాస్కర రెడ్డి, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, నంద్యాల ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ మధుసూదనరావు తదితరులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు డాక్టర్ మాధవి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, బాలికలకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగిస్తామని తెలిపారు.

## శ్రీశైలంలో కార్తీకపౌర్ణమిని దృష్టిలో ఉంచుకొని పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు.

**జ్వాలాతోరణం కార్యక్రమం భద్రత ఏర్పాట్లు పరిశీలన.**
**పోలీస్ శాఖ హెచ్చరికలు, సూచనలు భక్తులు తప్పనిసరిగా పాటించాలి.**
**కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితిని పర్యవేక్షిస్తున్న అడిషనల్ ఎస్పీ అడ్మిన్**





పల్లె వెలుగు శ్రీశైలం.

నేడు కార్తీక పౌర్ణమి సందర్భంగా నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మరియు జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలంలో వెలసిన శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారిని దర్శనం నిమిత్తం వివిధ ప్రాంతాలలోని భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు భక్తులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపిఎస్ ఆదేశాలమేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్ .యుగంధర్ బాబు శ్రీశైలం నందు పర్యటించి కార్తీక పౌర్ణమి సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ శ్రీశైలంలో జరుగు జ్వాలాతోరణం కార్యక్రమం భద్రత ఏర్పాట్లు పరిశీలించడం జరిగిందని,అంతేకాక భక్తులు వెళ్ళే క్యూ లైన్ లు,పార్కింగ్ ప్రదేశాలు,దేవాలయ పరిసరప్రాంతాలు, కమాండ్ కంట్రోల్ రూమ్ పరిశీలించడం మరియు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ముక్యమైన కూడళ్ళలో సిబ్బందిని ఏర్పాటు చెయ్యడంతోపాటు సూచికలు (సైన్ బోర్డ్స్ ) ఏర్పాటు చెయ్యడం జరిగింది.

పాతాలగంగా మెట్ల మార్గం తదితర ప్రదేశాలను తెల్పిన ప్రాంతాలను స్వయంగా సందర్శించి భక్తులు పుణ్య స్నానాలు ఆచరించే ఆదేశాలలో తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లు పరిశీలించి సంబందిత అదికారులకు కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

భక్తులు పోలీసువారి హెచ్చరికలు, సూచనలు తప్పనిసరిగా పాటించాలని ఇవి వారి రక్షణ, భద్రత కొరకే అని గ్రహించాలన్నారు. భక్తులు వారితోపాటు వారి పిల్లలను పుణ్యస్నానాలు ఆచరించడానికి తీసుకుని వచ్చినప్పుడు వారి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతంలోకి వెళ్లకుండా చూసుకోవాలన్నారు.

పోలీసు వారి సూచనలు పాటిస్తూ, ఆనందంగా, ఆహ్లాదకరంగా పుణ్య స్నానాలు ఆచరించి సురక్షితంగా మీ గమ్యస్థానాలను చేరుకోవాలని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ తో పాటు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ సంబంధిత ఇన్స్పెక్టర్ ప్రసాదరావు పాల్గొన్నారు.

## శివాలయాల్లో కార్తీక పౌర్ణమి దీపకాంతులు

**దొర్నిపాడు పల్లె వెలుగువెలుగు న్యూస్:**




పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకొని దొర్నిపాడు మండలంలోని శివాలయాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో చేరి కార్తీక పౌర్ణమి దీపాలను వెలిగించి భక్తిని చాటుకున్నారు కార్తీక మాసంలో ఉసిరిక దీపము అదేవిధంగా 365 వత్తుల దీపాలను శివాలయాల్లో వెలిగించడం ద్వారా కోటి జన్మల పుణ్యం కలుగుతుందని ప్రతి తి పురోహితులు దోరనాల శ్రీధర్ శర్మ భార్గవ్ శర్మ లు మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక మాసంలో శివాలయాల్లో దీపాలు వెలిగించడంతోపాటు కార్తీక జ్వాలాతోరణం గుండా పార్వతీ పరమేశ్వరులతో ప్రవేశం చేయడం ద్వారా దుష్టశక్తుల భారీ నుండి నరదృష్టి ,నరగోష ,తొలగిపోయి సుఖ సంతోషాలతో ఉంటారనివారన్నారు జ్వాలాతోరణం అనంతరం కార్తీక ఆకాశ దీపాన్ని భక్తుల చేత వెలిగించారు ఈ కార్యక్రమంలో ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శానిటేషన్ వర్కర్ల సమస్యలపై ఎమ్మెల్యే బుడ్డాను కలిసిన సిఐటియు నాయకుడు

**-శానిటేషన్ కార్మికుల**
**శానిటేషన్ కార్మికుల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే బుడ్డా**




పల్లె వెలుగు శ్రీశైలం...

శ్రీశైల దేవస్థానంలో హౌస్ కీపింగ్, శానిటేషన్ విభాగములో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల సమస్యలపై చాలా రోజుల నుండి గతంలో ఉన్న ఏజెన్సీ యాజమాన్యాలతో మాట్లాడడం జరిగిన న్యాయం జరగడం లేదని బుధవారం శ్రీశైలం వచ్చిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని గొట్టేపాటి అతిధి గృహంలో కలిసి శానిటేషన్ కార్మికుల సమస్యలపై కలవడం జరిగినదని సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు మునిపాటి చిన్న మారెన్న పేర్కొన్నారు. శానిటేషన్ వర్కర్లపై స్పందించిన ఎమ్మెల్యే బుడ్డా శానిటేషన్ కార్మికులకు గతంలో ఉన్న ఉచిత బస్సును ప్రస్తుతం ఉన్న ఏజెన్సీ యాజమాన్యంతో మాట్లాడి తప్పకుండాఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారని అన్నారు. కొత్తగా వచ్చిన పద్మావతి ఏజెన్సీ యాజమాన్యం వారు ఈ మధ్యకాలంలో కొత్తగా కార్మికులను చేర్చుకుంటున్నారని, అయితే వీరికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికులు ఈపీఎఫ్, పీఎఫ్ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని తెలిపారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ ఎమ్మెల్యే పద్మావతి ఏజెన్సీ వారితో మాట్లాడి తొలగించిన బస్సును మళ్ళీ ఏర్పాటు చేయిస్తాను అలాగే ఈఎస్ఐ గుర్తింపు కార్డులను మంజూరు చేయించి జీతాలు పెంచే విధంగా మాట్లాడతానని హామీ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో హౌస్

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ చపక్ తక్రా క్రీడలకు విద్యార్థులు ఎంపిక



**దొర్నిపాడు నవంబర్ 5 పల్లె వెలుగు న్యూస్**

రాష్ట్రస్థాయి పాఠశాలల క్రీడా పోటీల కుదొర్నిపాడు జడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు రమణయ్య పి,డి దేవేంద్ర తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 10వ తేదీన కర్నూలు జిల్లా అవుట్డోర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి అండర్ 17 బాలికల విభాగంలో కావ్య శ్రీ ఆజాజిబి , బాలుర విభాగంలోకార్తీక్ ,ఫయాజులు ఎంపికయ్యారన్నారు, వీరుఈనెల 6 7 తేదీలలో పశ్చిమగోదావరి జిల్లాలోని జడ్పీహెచ్ దుద్దుకూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు అదేవిధంగా హ్యాండ్ బాల్ పోటీలలో చిట్టి బాబు 14విభాగం 17కుసుబాబి లు విజయవాడలోని కేబీసీ జడ్పీ బీహెచ్ఎస్ పడమటిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చెన్నయ్య, రవి ప్రకాష్, పుల్లయ్య కవిత, లలిత శ్యామల ,విద్యార్థులు పాల్గొన్నారు.

## నిధులు లేక వేదాస్ వసతి గృహం ఇబ్బందులు
## తనిఖీ చేసిన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి సూచనల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి శ్రీరామ నగర్ లోని వేదాస్ పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

అక్కడి రిజిస్టర్‌లను, వసతి సౌకర్యాలు, ఆహారం, పరిశుభ్రతను పరిశీలించారు. ఒక గదిలో సీలింగ్ పెచ్చులు ఊడటాన్ని గుర్తించి, వెంటనే మరమ్మతులు చేయించాలని, అప్పటివరకు ఆ గదిని వాడకుండా చూడాలని నిర్వాహకురాలికి సూచించారు.నిర్వాహకురాలు మాట్లాడుతూ, వసతి గృహానికి ప్రభుత్వం నుండి నిధులు రావడం లేదని, స్వచ్ఛంద విరాళాలతోనే అద్దె భవనంలో నడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన కార్యదర్శి, ఈ నిధుల లేమి సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరాశ్రయులకు కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని తెలిపారు. ఈ తనిఖీలో న్యాయవాది రాంపుల్లయ్య పాల్గొన్నారు.

## ఉర్దూ స్కూల్ లో విద్యార్థులకు మెటీరియల్స్ పంపిణీ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో





కర్నూలులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఉర్దూ) ప్రాంగణంలో, 10వ తరగతి ఉర్దూ మీడియం విద్యార్థులకు ప్రాక్టీస్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి శ్రీమతి సబీహా పర్వీన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,"ఈ ప్రాక్టీస్ మెటీరియల్‌ను సమర్థవంతంగా వినియోగించుకొని రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి," అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న హజ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి సూరి మన్సూర్ అలీఖాన్ మాట్లాడుతూ,ప్రభుత్వం మైనారిటీ విద్యార్థుల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని గుర్తుచేశారు."సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్,మైనారిటీ సంక్షేమ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపొందించిన ఈ ప్రాక్టీస్ పేపర్లు చాలా ఉపయోగకరమైనవి. విద్యార్థులు ప్రతిరోజూ వీటిని అభ్యసించి తమ ప్రతిభను పెంపొందించుకోవాలి" అని ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ పుష్పరాజ్ సూచించారు. ఉపాధ్యాయులు శ్రీమతి థాహెరున్నిసా శ్రీమతి సలేహా బేగం శ్రీ అబ్దుల్ సుకుర్ శ్రీమతి ఈమ్రానా మాట్లాడుతూ,"ప్రభుత్వం విద్యారంగాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంది. విద్యార్థులు మీకు అందించిన పాఠ్య సామగ్రిని పూర్తిగా ఉపయోగించుకొని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలి," అని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైనారిటీ వెల్ఫేర్ మంత్రి ఎన్.ఎం.డి. ఫారూఖ్ కి ఈ అధ్యయన సామగ్రిని అందించి మైనారిటీ విద్యార్థుల కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినందుకు తమ కృతజ్ఞతలను తెలియజేశారు.

# భక్తులకు అసౌకర్యము కలగకుండా చూసుకోవాలి.
# అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు

**పల్లె వెలుగు శ్రీశైలం...**

శ్రీశైలంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రము మరియు జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలంలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దర్శనం నిమిత్తం వివిధ ప్రాంతాలలోని భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు, భక్తులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు శ్రీశైలము నందు పర్యటించి కార్తీక పౌర్ణమి సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ శ్రీశైలంలో జరుగు జ్వాలాతోరణోత్సవం కార్యక్రమం భద్రత ఏర్పాట్లను పరిశీలించడం జరిగినదని అన్నారు. అంతే కాక భక్తులు వెళ్లే క్యూలైన్లు, పార్కింగ్ ప్రదేశాలు, దేవాలయ పరిసర ప్రాంతాలు కమాండింగ్ కంట్రోలింగ్ కంట్రోల్ రూమ్ ను పరిశీలించడము మరియు ట్రాఫిక్ సమస్య లేకుండా ముఖ్యమైన కూడళ్ళలో సిబ్బందిని





ఏర్పాటు చేయడంతో పాటు సూచికల బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే పాతాళగంగా మెట్ల మార్గము తదితర ప్రాంతాలను తెలిపిన ప్రాంతంలో స్వయంగా సందర్శించి భక్తులు పుణ్య నది స్నానాలు ఆచరించే ప్రదేశాలలో తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లు పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. భక్తులు పోలీసు వారి హెచ్చరికలు, సూచనలు తప్పనిసరిగా పాటించాలని ఇవి వారి రక్షణ,భద్రత కొరకే అని గ్రహించాలన్నారు. భక్తులు వారితో పాటు వారి పిల్లలను పుణ్య నది స్నానాలు ఆచరించడానికి తీసుకువచ్చినప్పుడు వారి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని,లోతట్టు ప్రాంతాలలోనికి ఎల్లకుండా చూసుకోవాలన్నారు. పోలీసు వారి సూచనలు పాటిస్తూ ఆనందంగా ఆహ్లాదాకరంగా పుణ్య స్నానాలు ఆచరించి సురక్షితంగా మీ భక్తులు వారి గమ్యాలకు చేరుకోవాలని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీతో పాటు ఆలయం ఈవో ఎం. శ్రీనివాసరావు, ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్, స్థానిక పోలీస్ స్టేషన్ సిఐ ప్రసాదరావు పాల్గొన్నారు.

# వేడుకగా సామూహిక వడిబియ్యం

**సుమారు 4 వేల మంది మహిళలకు సామూహిక వదిబియ్యం.**
**ఆలయ ఈవో రామక్రిష్ణ**

**పల్లె వెలుగు పాణ్యం.**

నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం నిర్వహించిన సామూహిక వడిబియ్యం వేడుకగా జరిగింది.ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల పుల్లయ్య స్వామి, నారాయణస్వామి, వీరస్వామి, కార్యనిర్వాహణాధికారి రామక్రిష్ణ ఆధ్వర్యంలో పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్సై నరేంద్రనాథ్ రెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజల సహకారంతో సంతానలేని మహిళలకు సామూహిక వడి బియ్యం కార్యక్రమము పండుగలా నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుండి యేగాక ఇతర రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు, వచ్చిన



భక్తులందరూ శ్రీవల్లి సహిత సుబ్రహ్మణ్యం స్వామివార్లను దర్శించుకుని అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం కళ్యాణ మంటపము నందు సంతాన లక్ష్మి పూజ నిర్వహించి సంతానము లేక హాజరైన సుమారు 4 వేలు మందికి చీర, సారెతో ఉచితంగా ఇవ్వబడిన బియ్యము పోసి సంతాన లక్ష్మి పూజ చేయించి వేదమంత్రములతో ఆశీర్వదించారు. అనంతరం హాజరైన భక్తులందరికీ అన్న ప్రసాదము వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి,





శివరామిరెడ్డి, సుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, ఎన్సిసి విద్యార్థులు, వివిధ సేవకులు, గ్రామ ప్రజలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, మెడికల్ కాలేజ్ సమస్యలు తీరుస్తాం.

**అన్ని వైద్య విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు మంచి వైద్యం అందించాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మరియు మెడికల్ కాలేజ్ లలో ఉన్న సమస్యలు తీరుస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు.బుధవారం సాయంకాలం మెడికల్ కాలేజ్ సమావేశ మందిరంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మరియు మెడికల్ కాలేజ్ అన్ని వైద్య విభాగాల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి అన్ని వైద్య విభాగాలలో ఉన్న సమస్యలను, వసతులు, పరికరాల లభ్యత తదితర విషయాల గురించి కూలంకషంగా అడిగి తెలుసుకున్నారు.

జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో అవసరమైన వైద్య పరికరాలు, సిబ్బంది నియామకాలు, వసతులు ఏర్పాటు చేయటానికి అన్ని చర్యలు తీసుకుంటామని, ఈ విషయంలో పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ సహకారంతో సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఆరోగ్య శాఖ మంత్రి, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ తో చర్చించి సమస్యలన్నీ పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. క్యాన్సర్ ఆసుపత్రి ఆపరేషన్ థియేటర్లను ఇంకా పూర్తి చేయకపోవడాన్ని కాంట్రాక్టర్ ను ప్రశ్నించి, త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు





తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా పరిధిలో ఉన్న పనులను పెండింగ్ లో ఉంచకూడదని కలెక్టర్ ఆదేశించారు. సిఎస్ ఆర్ కింద కూడా వీలైనన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్టీఆర్ వైద్య సేవ చేస్తున్న విధానం, వారి సిబ్బంది విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద కేసులను పెంచాలని కలెక్టర్ డాక్టర్లను ఆదేశించారు. ఆసుపత్రిలో అనస్తీసియా విభాగానికి డాక్టర్ల కొరత ఉన్నదన్న విషయం కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, అవసరమైతే స్థానికంగా ఉండే అనస్థిషియా డాక్టర్లను ఉపయోగించుకునేందుకు వీలవుతుందేమో అని ఉన్నతాధికారులతో చర్చిస్తామన్నారు. 24 గంటలు ఒక రేడియాలజిస్ట్ డ్యూటీలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గైనకాలజీ విభాగంలో కోతుల సమస్య ఉన్నదని తెలుపగా, అందుకోసం మెష్ ఏర్పాటు చేసే చర్యలు వెంటనే తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల వైద్యాధికారులు పరస్పరం సమిష్టిగా సహకరించుకొని, ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని డాక్టర్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు .దాపు అన్ని వైద్య విభాగాల అధికారులు మెడిసిన్ , ఆర్తో, పీడియాట్రిక్, ఇఎన్టి ప్లాస్టిక్ సర్జరీ, కార్డియాలజీ, యూరాలజీ నియోనాట లాజి, నెఫ్రాలజీ , ఎండ్రోక్యనాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ , యూరాలజీ , డెర్మటాలజీ, మైక్రోబయాలజీ, ఫిజియాలజీ , క్యాన్సర్ ఆస్పత్రిలో ఉన్న మెడికల్ ఆంకాలజీ సర్జికల్ అంకాలేజీ ,రేడియేషన్ తదితర విభాగాల హెడ్స్ వారికి అవసరమైన పరికరాలు, వసతులు, సిబ్బంది తదితర విషయాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు.

సమావేశంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ ,జిజిహెచ్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు ,కంటి ఆసుపత్రి సూపరిండెంట్ వెంకటేశ్వర రెడ్డి, మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ లు సాయి సుధీర్, డాక్టర్ హరి చరణ్, జి జి హెచ్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం , అన్ని శాఖల హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ లు ప్రొఫెసర్లు, ఏపీ మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డిప్యూటీ ఇంజనీర్ లు , డాక్టర్లు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగ తగిలి వ్యక్తి మృతి..

కాశి నాయన. నవంబర్ 5. (పల్లె వెలుగు)



కాశినాయన :పొలంలోకి వస్తున్న అడవి జంతు వుల భారీ నుండి పంటలు కాపాడు కునే ప్రయత్నం లో వేసిన విద్యుత్ తీగలు తగిలి వరికుంట్ల జయన్న అనేవ్యక్తిమృతిచెందారు.కాశినాయన మండలం వరికుంట్ల గ్రామానికి చెందిన వరికుంట్ల జయన్న అనే వ్యక్తి తన పొలంలో అడవి జంతు వుల నుండి పంటలు కాపాడుకునేం దుకు బీడు భూమిలో గుంతలుతీసి కట్టలు ఏర్పాటు చేసి,విద్యుత్ తీగ లు తగిలించే క్రమంలో విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లుతెలుస్తోంది..విషయాన్నిగమనించిన స్థానికులుతెలుసుకున్నబంధువులకుసమాచారంఅందించారు.ఈవిషయమై కాశినాయన పోలీసులకు బంధువులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు వచ్చి పరిశీలించారు. విచారణ చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకొని తగు న్యాయం చేస్తారని కుటుంబ సభ్యులు లబోదిబోమంటున్నారు ఇతనికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు కలరు దయవుంచి వారి కుటుంబానికి న్యాయం చేయగలరని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు **30** మంది లబ్ధిదారులకు **23** లక్షల **19** వేల **943** రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది .

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, ,వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు నాకు విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి **30** మంది లబ్ధిదారులకు **23** లక్షల **19** వేల **943** రూపాయల చెక్కుల రూపంలో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , ఓబుల్ రెడ్డి , సుబ్బయ్య , కామిని మల్లికార్జున , షేక్ మహమ్మద్ రఫీ (మున్నా) ,తాటికొండ మహేష్ , కృపాకర్ , మారుతి ప్రసాద్ , జార్జ్ , వంటల గల భాస్కర్ రెడ్డి , సదాశివరెడ్డి , జాకీర్ తదితరులు పాల్గొన్నారు.




# స్వదేశీ నినాదం కాదు, జీవన విధానం కావాలి!

**'ప్రతి ఇంట స్వదేశీ – ఇంటింట స్వదేశీ' లక్ష్యంగా**
**ఓర్వకల్‌లో బీజేపీ కీలక సమావేశం**
**ముఖ్య అతిథిగా స్టేట్ సెక్రటరీ గీతామాధురి పిలుపు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :

భారత ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి, 'ఆత్మనిర్భర్ భారత్' నిర్మాణానికి దేశీయ ఉత్పత్తుల వినియోగం కేవలం నినాదం కాదు, అది ప్రజల జీవన విధానంలో అంతర్భాగం కావాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు ఈరోజు గట్టి పిలుపునిచ్చారు.కర్నూలు జిల్లా, ఓర్వకల్‌లో బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో నవంబర్ **4, 2025**న ముఖ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కీలక సందేశమిచ్చిన గీతామాధురి సమావేశంలో 'ప్రతి ఇంట స్వదేశీ – ఇంటింట స్వదేశీ' అనే అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది.ముఖ్య అతిథి, స్టేట్ సెక్రటరీ గీతామాధురి మాట్లాడుతూ, విదేశీ వస్తువులపై ఆధారపడటాన్ని తగ్గించి, స్థానిక



ఉత్పత్తులకు ప్రోత్సాహం అందించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టం అవుతుందని స్పష్టం చేశారు.

దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో స్వదేశీ భావనకు ఉన్న ప్రాధాన్యతను గుర్తు చేస్తూ, నేటి ఆధునిక భారత నిర్మాణంలోనూ దాని పాత్ర కీలకం అని ఆమె అన్నారు.

"స్థానిక ఉత్పత్తులను కొనుగోలు చేయడం దేశ సేవలో భాగం. మనం చిన్న చిన్న స్వదేశీ ఉత్పత్తులు వాడటం ద్వారా మన అన్నదాతలకు, చేతివృత్తి



కళాకారులకు, చిన్న పరిశ్రమల కార్మికులకు ప్రత్యక్షంగా మేలు చేసినవారమవుతాము," అని ఆమె ఉద్ఘాటించారు.

పాల్గొన్న ముఖ్య నేతలు

ఈ సమావేశంలో ఓర్వకల్ మండల అధ్యక్షుడు రఘురాముడు, కర్నూలు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కె రవితేజ, కర్నూలు జిల్లా సెక్రటరి రామ్మోహన్ రెడ్డి, బీజేపీ నాయకులు ప్రవీణ్, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల కైలాసం.. కార్తీక శోభితం

**సంప్రదాయబద్ధంగా పుణ్యనదీహారతి**
**దేదీప్యమానంగా లక్షదీపోత్సవం, పుష్కరిణి హారతి**
**మల్లన్న దర్శనానికి పోటెత్తిన భక్తజనం**
**పల్లె వెలుగు శ్రీశైలం...**

శ్రీశైల మహాక్షేత్రంలో కార్తీకపౌర్ణమి వేడుకలు వైభవంగా జరిగాయి. బుధవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి సైతం వేలాది మంది భక్తులు శ్రీగిరి చేరుకున్నారు. వేకువజామునే పాతాళగంగలో పుణ్యస్నానాలచరించిన భక్తులు ఆలయం ఎదురుగా గంగాధర మండపం, ఉత్తర మాడవీధిలో కార్తికదీపాలను వెలిగించి. ప్రత్యేక నోములు, పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఉచిత, శీఘ్ర, అతిశీఘ్ర, ప్రత్యేక క్యూలైన్ల ద్వారా స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులందరికి స్వామివారి సౌకర్యవంతమైన దర్శనం కల్పించేం దుకు స్వామి వారి అలంకార దర్శనం కల్పించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థాన అధికారులు పర్యవేక్షణ చేశారు.

**నేత్రానందభరితం.. జ్వాలాతోరజోత్సవం**

కార్తీకపౌర్ణమి సందర్భంగా శ్రీశైలంలో జ్వాలాతోరణోత్సవం నిర్వహించారు. ముందుగా ఆలయం నుంచి దేవస్థాన అధికారులు జ్వాలాతోరణోత్సవానికి వత్తులను తీసుకువచ్చారు. గంగాధర మండపం వద్ద స్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను పల్లకీలో ఆశీనులను చేయించి ఆర్చ కులు, వేదపండితులు ప్రత్యేక పూజాదిహారతులి చ్చారు. అనంతరం నేతితో తడిపిన నూలు వత్తు లను ఏర్పాటు చేసి తిరిగి నెయ్యి పోసి వత్తులను వెలిగించారు.

**శాస్త్రోక్తంగా పుణ్యనదీహారతి**

శాస్త్రోక్తంగా పాతాళగంగ వద్ద కృష్ణానదికి విశేష పూజలు నిర్వహించారు. పాతాళగంగ వద్దగల కృష్ణ వేణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి నదీమా తల్లికి ఏకాదశ (పదకొండు) హారతులు ఇచ్చారు. ఏకహారతి, నేత్రహారతి, బిల్వహారతి, నాగహారతి, పంచహారతి, పుష్పహారతి, నందిహారతి, సింహా హారతి, నక్షత్రహారతి, విష్ణుహారతి, కుంభహార తులు ఇచ్చారు.







**దేదీప్యమానంగా లక్షదీపోత్సవం, పుష్కరిణి హారతులు**

కార్తీకపౌర్ణమిని పురస్కరించుకుని ఆలయ పుష్కరిణి వద్ద లక్షదీపోత్సవం, పుష్కరిణికి హారతి కార్యక్రమాలు శాస్త్రోకంగా నిర్వహించారు. లక్షదీపోత్సవ కార్యక్రమంలో భాగంగా సాయంత్రం శ్రీస్వామిఅ మ్మవార్ల ఉత్సవమూర్తులను పుష్కరిణి వద్దకు ఆశీ నులు చేసి అర్చకులు, వేదపండితులు విశేషంగా పూజాదికాలు నిర్వహించారు. అనంతరం పుష్కరిణి ప్రాంగాణమంతా లక్ష దీపాలను ఏర్పాటు చేసి వెలిగించారు. అలాగే శ్రీస్వామి అమ్మవార్లకు, పుష్కరణికి ఉభయ దేవాలయాల ప్రధాన ఆర్చకులు ప్రత్యేక పూజలు చేసి దశవిధ హారతులైన ఓం









కారహారతి, నాగహారతి, త్రిహలహారతి, నందిహార తి, సింహహారతి, సూర్యహారతి, చంద్రహారతి, కుం భహారతి, నక్షత్రహారతి, కర్పూర హారతి ఇచ్చారు.

**శ్రీశైలంలో ఎస్పీ పర్యవేక్షణ**

శ్రీశైలంలో కార్తీక పౌర్ణమి ఉత్సవాల సందర్భంగాజిల్లా సునీల్ షోరాన్ ఐపీఎస్ శ్రీశైలం క్షేత్రంలో బందోబస్తు పర్యవేక్షించారు. ఆయన వెంట అడిషనల్ అడ్మిన్ ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్, స్థానిక పోలీసు స్టేషన్ వన్ టౌన్ సీఐ ప్రసాద్ రావు ఉన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎప్పటికప్పుడు సిబ్బందికి సూచనలిచ్చారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వారి సతీమణి తులసమ్మ



**పోరుమామిళ్ల నవంబర్ 5 (పల్లె వెలుగు ):**

పోరుమామిళ్ల గ్రామంలోని బ్రాహ్మణ వీధిలో వెలసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. దైవదర్శనం అనంతరం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కె. మధు శర్మ గారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, పండితుల నుంచి ఆశీర్వాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా అనుబంధ విభాగాల నాయకులు రాళ్లపల్లి నరసింహులు, గాజులపల్లె రవిచంద్ర రెడ్డి, పొదిలి మస్తాన్ మనీ, పార్టీ నాయకులు రామిరెడ్డి, ఓబుల్ రెడ్డి, నారాయణరెడ్డి, వార్డు మెంబర్ హుస్సేన్ పీరా, గంగయ్య, షేక్ మస్తాన్, హరి చంద్రారెడ్డి, సయ్యద్, చెన్ను వెంకటసుబ్బయ్య, దేవస్థాన ట్రస్టు సభ్యులు మధు, భాస్కర్ రెడ్డి, మురళి, వెంకటసుబ్బయ్య, పార్టీ నాయకులు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉల్లెడ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు.



**రుద్రవరం.పల్లె వెలుగు :**

నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన ఉల్లెడ మల్లేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం

చుట్టూ ఏపుగా దట్టమైన చెట్లతో ప్రకృతి అందాల మధ్య స్వయంభుగా వెలసిన శ్రీ ఉల్లెడ ఉమామహేశ్వర స్వామి క్షేత్రంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పూజారి శ్రీరంగాపురం శంకర్ మాట్లాడుతూ కార్తీక మాసం ప్రారంభం నుండి కార్తీక మాసం ముగిసే వరకు ఉల్లెడ మహేశ్వర స్వామి క్షేత్రంలో మండలంలోని 40 గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు క్షేత్రానికి వచ్చి విశేష పూజలు నిర్వహిస్తారని క్షేత్రం అంతా శివనామస్మరణతో భక్తులు పూజలు చేశారన్నారు.

భక్తుల కోరికలు తీర్చే దేవుడని వర్షానికి సైతం లెక్కచేయకుండా వచ్చి స్వయంభుగా ఉల్లెడ క్షేత్రంలో వెలసినటువంటి శివలింగం, నాగపడికలు, లక్ష్మీనరసింహస్వామి, కనకదుర్గమ్మ తల్లి, మరియు విష్ణు అవతారాలు కొలువైన క్షేత్రాన్ని దర్శించుకోవడానికి భక్తులు తండోపతండాలుగా వచ్చి మ్రొక్కులు మొక్కి మొక్కుబడిగా తమ తలనీలాలను సమర్పించుకుంటారని ఆయన అన్నారు. ముఖ్యంగా ఉల్లెడ ఉమామహేశ్వర స్వామి క్షేత్రంలో కార్తీక పౌర్ణమి రోజు అత్యంత విశేషమైన రోజుగా భక్తులు దీపోత్సవం నిర్వహిస్తారు. వచ్చిన భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ వారు అన్ని సౌకర్యాలతో పాటు అన్న ప్రసాదాల వితరణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.



## మొంత తుఫాను వల్ల పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి. సిపిఐ ,ఏపీ రైతు సంఘం డిమాండ్

**పోరుమామిళ్ల నవంబర్ 5 (పల్లె వెలుగు)**

ఈ క్రాప్ తో సంబంధం లేకుండా నష్టపరిహారం రైతులకు అందించాలి. పంట నమోదు గడువును పొడిగించాలి. సిపిఐ, రైతు సంఘం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం( ఏఐకేఎస్) వైయస్సార్. కడప జిల్లా సమితి. భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) బద్వేల్ నియోజకవర్గ సమితి. రైతు సంఘం జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఎంవి. సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. బాలు, బద్వేల్ నియోజకవర్గ కార్యదర్శి పిడుగు మస్తాన్, పోరుమామిళ్ల మండల కార్యదర్శి రవికుమార్, కేశవ, నాయకులు సఫా, చాంద్ భాషా, విష్ణు, వెంకటసుబ్బయ్య లతో కూడిన బృందం పోరుమామిళ్ల, కాశి నాయన మండలాలలో వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించడం జరిగింది. పోరుమామిళ్ల మండలం రాజసాహెబ్ పేట,గ్రామానికి చెందిన రైతు కాసిం వల్లి నీట మునిగి కుళ్ళిపోయిన పసుపు పంటను , వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న పంటను, రంగసముద్రం పంచాయతీలో గుర్రప్ప గారి పల్లె గ్రామానికి చెందిన, పోరుమామిళ్ల కిషోర్ కు చెందిన రోడ్డుపై గుర్రప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో ఆరబెట్టుకొని అమ్మేందుకు సిద్ధంగా ఉన్నా 170 క్వింటాలకు గాను 70 క్వింటాలు మొక్కజొన్న విత్తనాలు సగిలేరు నదిలోకి కొట్టుకొని పోవడం జరిగింది. కాశి నాయన మండలం ఆనం వారి



పల్లె, చిన్నాయ పల్లె, బసనపల్లె సావిశెట్టిపల్లి ,గ్రామాలలో మొంత తుపాను వలన కురిసిన వర్షానికి దెబ్బతిన్న అరటి, పత్తి, కె.పి. ఉల్లి పంటలను పరిశీలించడం జరిగింది.

ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎంవి. సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. బాలు లు మాట్లాడుతూ మొంతా తుఫాను వలన కురిసిన వర్షానికి అరటి చెట్లు నేలకు పడిపోవడం జరిగిందని, విరిగిన పత్తి వర్షానికి గూడు కట్టుకొని పోయి రంగు మారి పనికి రాకుండా పోయిందని, పత్తి చేలు కూడా అధిక వర్షానికి దెబ్బ తినడం జరిగిందని, చిన్నాయపల్లె గ్రామంలో -350 ఎకరాలలో వేసిన , 20 రోజులలో కోతకు వచ్చే కెపి ఉల్లి పంట పూర్తిగా దెబ్బ తినడం జరిగిందని, పంటలు దెబ్బతిన్న రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని, ఒక ఎకరానికి 50 వేల



నుండి 70 వేల వరకు పెట్టుబడులు పెట్టి పంటలు వేయగా వర్షానికి పంటలు పూర్తిగా దెబ్బ తినడం ఏమి చేయాలో దిక్కు తోచడం లేదని రైతులు తమ ఆవేదనను వెలిబుచ్చారని, మొంత తుఫాను వలన దెబ్బతిన్న పంటలు నమోదు చేయడానికి ప్రభుత్వం ఒకరోజు మాత్రమే గడువు విధించడం చాలా దుర్మార్గ కరమని, పంటలు దెబ్బతిన్న రైతులందరూ తమ పంటలను నమోదు చేసుకునేందుకు వారం రోజులపాటు గడువు విధించాలని, ఈ క్రాప్ తో సంబంధం లేకుండా దెబ్బతిన్న పంటలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలని, తిరిగి రబీ సీజన్లో రైతులు పంటలు వేయడానికి 90 శాతం సబ్సిడీతో విత్తనాలను, ఎరువులను, పురుగుమందులను రైతులకు అందించాలని లేనిపక్షంలో రైతుల పక్షాన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) పోరాటాలకు, ఆందోళనలకు సిద్ధమని హెచ్చరిస్తూ వారు మాట్లాడారు.

## ఆదర్శ పాఠశాలలో స్కిల్ కాంపిటీషన్లు నిర్వహణ.... ప్రిన్సిపల్ నాగేశ్వర రావు.





**రుద్రవరం.పల్లె వెలుగు :**

రుద్రవరం ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో స్కూల్ స్థాయి స్కిల్ కాంపిటీషన్లు నవంబర్ 3వ తేదీన నిర్వహించినట్లు ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూఅగ్రికల్చర్ ట్రైనర్ జ్యోతి ప్రియా , ఐటి ట్రైనర్ శ్రీ హరి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించామన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు వ్యవసాయం, ఐటి, హస్తకళలు, ప్రాజెక్టు నమూనాలు వంటి విభాగాలలో పాల్గొని తమ నైపుణ్యాలను అద్భుతంగా ప్రదర్శించారు. అగ్రికల్చర్ విభాగంలో విద్యార్థులు సేంద్రియ వ్యవసాయం, నేల ఆరోగ్యం, నీటి సంరక్షణ, ఆధునిక వ్యవసాయ పద్ధతులు వంటి అంశాలపై ప్రాజెక్టులు రూపొందించారన్నారు.

ఎంపికైన ఉత్తమ ప్రాజెక్టులు నవంబర్ 7వ తేదీన జిల్లా స్థాయిలో ప్రదర్శించబడనున్నాయి. ఈ పోటీల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచన, మరియు ప్రాయోగిక నైపుణ్యాలు పెంపొందించబడినట్లు ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

పోటీల విజయవంతమైన నిర్వహణకు సహకరించిన అగ్రికల్చర్ ట్రైనర్, ఐటి ట్రైనర్, రజినీ దేవి, ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు.విజేతలకు బహుమతులు మరియు సర్టిఫికెట్లు ఉపాధ్యాయ బృందం ద్వారా అందజేయడం జరిగింది.ఇలాంటి స్కిల్ కాంపిటీషన్లు విద్యార్థులలో కొత్త ఆలోచనలు, నైపుణ్యాలు పెంపొందించి, భవిష్యత్తులో స్వయం ఆధారితంగా ఎదగడానికి దోహదపడతాయి. జిల్లా స్థాయిలో కూడా విద్యార్థులు రాణిస్తారని నమ్మకం ఉంది” అని పేర్కొన్నారు.

## శ్రీ వాసాపురం దేవస్థానంలో వైభవంగా కార్తీకమాస వనభోజనం మరియు పౌర్ణమి మహోత్సవం వేడుకలు.

రుద్రవరం.పల్లె వెలుగు :

శ్రీ గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు మహా రుద్ర సుందరి సమేత మానస లింగేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం కార్తీకమాస వనభోజనం మరియు పౌర్ణమి మహోత్సవ కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఉదయం 5:00 గంటల నుండి పవిత్ర ఆరాధన, అర్చనలు జరగగా, ఉదయం 7:00 నుండి గోపూజ, సుమంగళి అలంకార పూజలు జరిగాయి. ఉదయం 8:00 గంటలకు శ్రీ లక్ష్మీ గణపతి, రుద్ర, నవగ్రహ, సుబ్రహ్మణ్య, మరియు చండీ హోమాలు వంటి వివిధ హోమ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డాయి. మధ్యాహ్నం 3:00 గంటలకు శ్రీ మానస లింగేశ్వర స్వామికి మహా రుద్రుని నీటితో అభిషేకాలు నిర్వహించిన అనంతరం, భక్తులందరూ



కలిసి ఆలయ ప్రాంగణంలో కార్తీక వనభోజనం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం, సాయంత్రం బ్రాహ్మణ శ్రీ అరుణా లక్ష్మి - శివకుమార్ శర్మ వారిచే “శివ పురాణం” ప్రవచన కార్యక్రమం జరిగింది. ఈ మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలి



-దేశ అభివృద్ధిలో యువతను భాగ్యస్వామ్యం చేయాలి డివైఎఫ్ఐ ఆదోని.



ఆదోని పల్లె వెలుగు నవంబర్ 5

అందరికీ విద్య, అందరికీ ఉపాధి నినాదంతో దేశంలో యువతి యువకుల అభ్యున్నతి కోసం, ఐక్యత కోసం కృషి చేస్తూ యువతలో దేశభక్తి భావాలు పెంచుతూ దేశ అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేయాలని 1980లో డివైఎఫ్ఐ ఏర్పడింది. నాటి నుంచి యువతరం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతూ సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న మాదకద్రవ్యాలు, మద్యం వినియోగం, అత్యాచారాలు వంటి సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా, పర్యవేక్షణ పరిరక్షణ కోసం, శ్రమదానం, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని డివైఎఫ్ఐ మాజీ డివిజన్ కార్యదర్శి లక్ష్మన్న తెలిపారు. డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదోని పట్టణంలో డివైఎఫ్ఐ జెండాను పట్టణ నాయకులు వీరేశ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం రోజు రోజుకు పెరుగుతున్న ప్రభుత్వాలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. డ్రగ్స్ రహితం సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు సంభవించినప్పుడు శక్తి మేరకు సహయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ఐక్యత కోసం ఆటలు యువజన మైత్రికి బాటలు పేరుతో క్రీడలను బ్రతికించేందుకు పండుగలు, జాతీయ నాయకుల జయంతుల వర్ధంతుల సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశంలో అసమానతలకు కారణమైన ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతామని అన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలు భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.. రాబోయే రోజుల్లో యువత సమస్యల పై పెద్ద ఎత్తున పోరాడేందుకు సన్నద్ధం కావాలని వారు తెలిపారు. కార్యక్రమంలో వీరేష్,వినోద్,నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోటపాడులో వెలిగిన 502 దీప కాంతులు: కార్తీక పౌర్ణమి వేడుకలు అంబరాన్ని తాకాయి!



సిరివెళ్ల ():

జ్యోతి స్వరూపుడైన పరమేశ్వరుడికి అత్యంత ప్రీతిపాత్రమైన కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని, సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల చెన్నకేశవ స్వామి ఆలయం నందు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల ప్రధాన ఆకర్షణగా దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 502 దీపాలంకరణ కార్యక్రమం జరిగింది.

దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, దీపారాధన యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వివరించారు. "ఈ కార్తీకమాసంలో భక్తి శ్రద్ధలతో దీపాలు వెలిగించడం వల్ల సకల పాపాలు తొలగిపోతాయి మరియు ఎటువంటి దుష్టశక్తులు దరిచేరవు" అని ఆయన తెలిపారు. నిజానికి, దీపం అజ్ఞానమనే చీకటిని తొలగించి, జ్ఞానమనే వెలుగును ప్రసాదిస్తుందని, అందుకే దీపానికి ఇంతటి విశిష్టత ఉందని భక్తులు విశ్వసిస్తారు. దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మొత్తం 502 దీపాలను వెలిగించి ఆలయాన్ని దివ్య కాంతులతో అలంకరించారు. ఉదయం రాష్ట్ర అర్చక సంఘం అధ్యక్షుడు కోటపాటి శ్రీనివాసులు స్వామి ఆధతదితరులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి కాలభైరవ స్వామి అన్నప్రసాద సేవ



ప్రొద్దుటూరు నవంబర్ 5 పల్లె వెలుగు

కార్తీక పౌర్ణమి రోజున కాలభైరవ స్వామి అన్న ప్రసాద సేవా ప్రొద్దుటూరు 600 మంది భక్తులకు అన్న ప్రసాద్ వితరణ సేవ కార్యక్రమం నిర్వహించారు రమణ పెద్ద మల్లికార్జున చరణ్ శివ రాము నాగశివుడు వీరంతా ప్రజలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన కార్తీక పౌర్ణమి 'గౌరమ్మ' పూజలు





రుద్రవరం:పల్లె వెలుగు :

కార్తీక పౌర్ణమి సందర్భంగా నంద్యాల జిల్లా, రుద్రవరం గ్రామంలో ఆర్యవైశ్య మహిళలు మట్టి గౌరమ్మను ప్రతిష్ఠించి అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా కార్తీక పౌర్ణమి రోజున మహిళలందరూ సామూహికంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

గ్రామంలోని ఆర్యవైశ్య మహిళలు అంతా కలిసి కుమ్మరి వారి ఇంటికి చేరుకున్నారు. వారు మట్టితో తయారు చేసిన గౌరమ్మ విగ్రహానికి అక్కడ పూజలు నిర్వహించారు. అనంతరం, ఆ గౌరమ్మను మేళ తాళాలు, మంగళ వాయిద్యాలతో అమ్మవారిశాల ఊరేగింపుగా వెళ్ళారు. అనంతరం అమ్మవారి శాలలో, మేళ తాళాల నడుమ మట్టి గౌరమ్మను భక్తిపూర్వకంగా ప్రతిష్ఠించారు. ఈ ప్రతిష్ఠాపన కార్యక్రమం అనంతరం, మహిళలు 11 రోజుల పాటు ఉదయం మరియు సాయంత్రం వేళల్లో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, కుంకుమ పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. గౌరమ్మ పూజ సాధారణంగా పార్వతీ దేవి (గౌరీ దేవి) రూపంలో అమ్మవారిని ఆరాధించడం. ముఖ్యంగా మహిళలు ఈ పూజను ఆచరించడం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశం ముత్తైదువులు తమ మాంగల్యం పదిలంగా ఉండాలని, భర్త ఆయుష్షు, ఆరోగ్యం వృద్ధి చెందాలని గౌరమ్మను పూజిస్తారు. గౌరీదేవిని ఆరాధిస్తే అఖండ సౌభాగ్యం లభిస్తుందని ప్రగాఢ విశ్వాసం. సంతానం లేని వారు సంతాన ప్రాప్తి కోసం గౌరీ దేవిని పూజించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. కార్తీక మాసంలో శివకేశవుల ఆరాధనతో పాటు గౌరమ్మను పూజిస్తే సమస్త పాపాలు తొలగి, సుఖ సంతోషాలు, ఐశ్వర్యం కలుగుతాయని భక్తులు నమ్ముతారు. గౌరీ దేవి తన భర్త అయిన శివుడికి వచ్చిన అపాయాన్ని నివారించడం కోసం 'జ్వాలా తోరణం' వంటి వ్రతాలు చేసినట్టు, తన భక్తి శక్తితో శివుడిని రక్షించుకున్నట్టు పురాణ కథనాలు తెలుపుతున్నాయి. కార్తీక పౌర్ణమి రోజున నిర్వహించే జ్వాలా తోరణం వేడుక కూడా శివ పార్వతుల దాంపత్య బంధానికి, గౌరీ దేవి పట్ల మహిళలకు ఉన్న అచంచల భక్తికి నిదర్శనంగా నిలుస్తుంది. రుద్రవరం గ్రామంలోని ఆర్యవైశ్య మహిళలు కూడా గౌరమ్మను పూజించడం ద్వారా తమ కుటుంబానికి, గ్రామానికి శుభం, శాంతి, శ్రేయస్సు కలగాలని కోరుకుంటున్నారు. ఈ 11 రోజుల పూజా కార్యక్రమాలలో పాల్గొని భక్తులందరూ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## కొత్తగా కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన వారిని అభినందించిన సీఐ మంజునాథ్..

కోసిగి, నవంబర్ – 05 (పల్లె వెలుగు):





అక్షరాస్యతలో వెనుకబడిన మండలం గా పేరుపొందిన కోసిగిలో ఈ సంవత్సరం ఆణిముత్యాలు వెలికి వచ్చాయి. ఇప్పటికే డీఎస్సీలో మండల ప్రతిభ చాటి 35 మంది ఉపాధ్యాయులుగా విధులలోకి చేరగా, ఇప్పుడు కానిస్టేబుల్ గా మండలం నుంచి 16 మంది ఎన్నిక అయి మండలంలో ప్రతిభకు కొదవలేదని నిరూపించారు. నూతనంగా పోలీస్ డిపార్ట్మెంట్ కు ఎన్నికైన కానిస్టేబులను ఉత్తేజపరిచి వారి ద్వారా మండలంలో అక్షరాస్యత చదువు పట్ల ఆసక్తి పెంచే కార్యక్రమానికి కోసిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ మంజునాథ్ శ్రీకరం చుట్టారు. నూతనంగా ఎన్నికైన కానిస్టేబుల్ లను సత్కరించి వారి కుటుంబ నేపథ్యం సక్సెస్ కావడానికి వారు పడిన కష్టాన్ని మీడియా ముందు తెలియపరిచి చదువు వల్ల ఉన్నత శిఖరాలు చేరవచ్చని, మనిషి పేదరికం మార్చడానికి చదువు ఒక్కటే సరైన ఆయుధమని మండలంలోని విద్యావంతులు, ఉద్యోగస్తులు మీ మీ గ్రామాలలో ఇతరులకు ఆదర్శంగా ఉండి వారి అభివృద్ధికి చేయూత అందించే విధంగా ఉండాలని తెలిపారు. మారుమూల ప్రాంతమైన కోసిగి నుంచి 16 మంది ఈ సకానిస్టేబుళ్లు ఎన్నికవ్వడం గర్వించదగ్గ విషయమని మీ కష్టం మీ తపన ఇతరులకు ఆదర్శంగా ఉండి వారిని కూడా అభివృద్ధి స్థాయిలోకి తీసుకొచ్చే విధంగా ఉండి మండలం కు మీ గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని హితవు పలికారు. సీఐ మంజునాథ్ ,ఎస్సై రమేష్ రెడ్డి, మరియు ట్రైనీ ఎస్ఐ ఈశ్వరయ్య లు కొత్తగా కానిస్టేబుల్ గా ఎన్నికైన కోసిగి మండలంలోని అభ్యర్థులను పూలమాల శాలువతో సత్కరించి అభినందించారు.

## ప్రవేట్ , ఆర్టీసి ట్రావెలింగ్ బస్సుల్లో ముమ్మర తనిఖీలు

– భద్రతా ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటాం.
కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.

కర్నూలు పల్లె వెలుగు క్రైమ్ అక్టోబర్

ఇటీవల బస్సు ప్రమాద ఘటన నేపథ్యంలో ప్రైవేట్ , ఆర్టీసి ట్రావెలింగ్ బస్సులలో ముఖ్యంగా రాత్రి పూట తిరిగే బస్సులలో సరైన భద్రతా చర్యలు మరియు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ బుధవారం తెలిపారు. ఇటీవల జరిగిన బస్సు దుర్ఘటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ పోలీసు అధికారులను అప్రమత్తంగా ఉండాలని తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీలు చేస్తున్నారు.

ప్రయాణికుల రక్షణ మరియు భద్రతా ప్రమాణాలను పరిశీలించి, అవి సక్రమంగా ఉన్నాయో లేదో నిర్ధారించడానికి విస్తృత తనిఖీలు చేపట్టారు.

వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవర్ల లైసెన్సులు, బస్సుల్లోని భద్రతా ప్రమాణాలను పరిశీలించారు.

ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేసి భద్రతా ప్రమాణాలు పాటించాలని వారిని హెచ్చరించి పంపిస్తున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా భధ్రతా ప్రమాణాలు పాటించని ప్రవేట్ ట్రావెల్స్ బస్సుల యాజామాన్యాల పై చర్యలు తీసుకోనున్నామని పోలీసు అధికారులు హెచ్చరించారు.

పోలీసులు "ఫేష్ వాష్ అండ్ గో " కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు ఫేష్ వాష్ అండ్ గో కార్యక్రమం చేపట్టారు. హైదరాబాద్-బెంగుళూరు, హైదరాబాద్ %-% చైన్నై ల నేషనల్ హైవే %-% 40, నేషనల్ హైవే %-% 44 ల లో ఉన్న పుల్లూరు టోల్గేట్, అమకతాడు




టోల్గేట్, నన్నూరు టోల్గేట్ లలో లారీలు, బస్సులు, కార్లు, మినీ వ్యాన్లు, లగేజీ బొలేరోలను పోలీసులు ఆపి ఆ డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపిస్తున్నారు.

వాహనాలు నడిపే సమయంలో తమ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని డ్రైవర్లకు గుర్తు చేస్తున్నారు. వాహనాలను డ్రైవర్లు అతి వేగంతో నడపకుండా, నిద్ర మత్తులోకి జారకుండా పూర్తీగా తేరుకుంటే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చనే జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో జిల్లాలో



పోలీసులు ప్రధానంగా హైవేలపై ఈకార్యక్రమం నిర్వహిస్తున్నారు.



## సంచార చికిత్స కార్యక్రమం:



డాక్టర్ కాంతారావు నాయక్:
జిల్లా ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం అధికారి:

శిరివెళ్ళ: పల్లె వెలుగు -గ్రామంలో బుధవారం నాడు డాక్టర్ ముఖేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంచార చికిత్స కార్యక్రమాన్ని డాక్టర్ కాంతారావు నాయక్ పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ కాంతారావు నాయక్ మాట్లాడుతూ
ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు , మాతా శిశు సంరక్షణ సేవలు, పాఠశాల విద్యార్థుల సేవలు, బెడ్ రిడన్ రోగుల సేవలు,ప్రాథమిక వైద్య సలహాలు మరియు మందులు అందించబడతాయని,
వైద్య సేవలను సులభంగా అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడిందని తెలిపారు.దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి వైద్యం అందించడం ప్రధాన లక్ష్యం అని తెలిపారు మాత శిశు సంరక్షణ, చిరు వ్యాధులు మరియు రిఫరల్ సేవలు, ప్రజలకువ్యాధుల పట్ల అవగాహన కలిగించడం ముఖ్యమని తెలిపారు.తదనంతరము ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. అసంక్రమిత వ్యాధుల సర్వే పూర్తిచేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు.
పాఠశాల విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు పూర్తి చేయాలని ,పిల్లలలో పుట్టుకతో వచ్చే లోపాలను గుర్తించి జిల్లా కేంద్రానికి రిపేర్ చేయాలని సూచించారు. గర్భవతులకు చిన్న పిల్లలకు అందిస్తున్న సేవలను గురించి అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముఖేష్ డాక్టర్ ఆంజనేయులు నాయక్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.గ్రామ ప్రజలందరూ ఈ సంచార చికిత్స కార్యక్రమంలో ఆరోగ్య సేవలను వినియోగించు కోవాలని వైద్యాధికారి ముఖేష్ మరియు ఆంజనేయులు తెలిపారు.

## నల్లమల అడవి ప్రాంతంలో రోడ్డు మార్గానగల శ్రీ సర్వ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం దగ్గరలో గల చెరువులో వజ్రాలకు వస్తున్నటువంటి ప్రజలకు విజ్ఞప్తి

ఎస్సై చిన్న పీరయ్య యాదవ్



శిరివెళ్ళ : పల్లె వెలుగు -మండల ఎస్సై ప్రజలకు పోలీసువారి హెచ్చరిక నల్లమల అడవిలో రోడ్డు మార్గంలో గల శ్రీ లక్ష్మీ సర్వ నరసింహ స్వామి దేవస్థానం పరిధిలోగల చెరువులో వజ్రాల కొరకు వస్తున్నటువంటి ప్రజలకు వజ్రాలు దొరుకుతున్నాయని, ఫేస్బుక్ వాట్సప్ ఇన్స్టాగ్రామ్ లలో వచ్చినటువంటి ఫోటోలను వీడియోలను నమ్మి. తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ లలో వచ్చే వీడియోలను ఫోటోలు నమ్మి వస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని పోలీసు వారు హెచ్చరించారు.

## మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డికి వివాహ పత్రిక అందజేసిన ,,,,



**-రాస్తాడు మాజీ ఎమ్మెల్యే తో పుదుర్తి ప్రకాష్ రెడ్డి,,,,,,**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 5**

ఎమ్మిగనూరు పట్టణంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కె. చెన్నకేశవ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, తమ కుటుంబంలో జరుగబోయే వివాహానికి ఆహ్వాన పత్రికను అందజేసిన రాప్తాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి . స్నేహపూర్వక కలిశారు.

# రికవరీ చేసిన 669 ( విలువ రూ. 1 కోటి 20 లక్షలు ) మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన

**కర్నూలు జిల్లా ఎస్పీ**
**విక్రాంత్ పాటిల్ ఐపియస్**
**కర్నూలు పల్లె వెలుగు క్రైమ్ అక్టోబర్**
**జిల్లా పోలీసు కార్యాలయంలో " 3 వ మొబైల్ రికవరీ మేళా " కార్యక్రమం.**

**టిటిపి://కర్నూలుపోలీస్.ఇన్/మొబైలతేఫ్ట్ లింకును క్లిక్ చేసి , సెల్ ఫోన్లు పోగోట్టుకున్న బాధితులు ఆ మొబైల్ ఫోన్ వివరాలు నమోదు చేయండి.**
- **ఉచితంగా సెల్ ఫోన్ రికవరీ చేస్తాం... ఎలాంటి రుసుము లేదా ఫీజు గాని ఉండదు.**
- **ఎచ్ టిటిపి://కర్నూలుపోలీస్.ఇన్/మొబైలతేఫ్ట్ పోలీసు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.**
- **అత్యధిక మొబైల్స్ రికవరీ చేసిన పోలీసులను అభినందించిన...జిల్లా ఎస్పీ.**









**కర్నూల్ ప్రతినిధి నవంబర్ 5 యువతరం న్యూస్ :**
బుధవారం కర్నూలు సైబర్ ల్యాబ్ పోలీసులు రికవరీ చేసిన 669 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ బాధితులకు అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని పేరడ్ మైదానంలో "మొబైల్ రికవరీ మేళా" కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మొబైల్ ఫోన్ల ను బాధిత ప్రజలకు అందజేశారు.

ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడారు.

బుధవారం కర్నూలు సైబర్ ల్యాబ్ పోలీసులు 669 ( విలువ రూ. 1 కోటి 20 లక్షలు) మొబైల్ ఫోన్లను రికవరీ చేశారన్నారు.

ప్రజలు ప్రయాణాలలో, రైల్వేస్టేషన్లు, జాతరలు, ఉత్సవాలలో ఇలా పలు చోట్ల మొబైల్స్ ను పొగోట్టుకుంటున్నారన్నారు.

ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహరాష్ట్ర, తెలంగాణ మరియు పలు జిల్లాల నుండి రికవరీ చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్క పోలీసును, ప్రత్యేకంగా సైబర్ ల్యాబ్ పోలీసులను అభినందిస్తున్నామన్నారు.

ఇటీవల కాలంలో మొబైల్ ఫోన్ అనేది మన జీవితంలో ఒక భాగంగా ఉందన్నారు. ప్రతి రోజూ ప్రతి పని లో మొబైల్ ఉపయోగం ఉంటుందన్నారు. మొబైల్ లో మనకు సంబంధించిన స్టడీ యాప్స్, చిన్న పిల్లల ఫోటోలు, ఆన్ లైన్ బ్యాంకు ఖాతా వ్యవహారాలు పర్సనల్ వివరాలు, ఫోన్ నెంబర్లు, వ్యాపార లావా దేవిలు, అటాచ్ మెంట్స్, సెంటిమెంట్స్, ఇలా చాలా మిస్ అవుతూ ఉంటారన్నారు.

ఈ సంవత్సరంలో మూడవ సారి మొబైల్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

ఎవరైనా మొబైల్ పోగోట్టుకుంటే వెంటనే కర్నూలు పోలీసు వెబ్ సైట్ కు ఎచ్ టిటిపి://కర్నూలుపోలీస్.ఇన్/మొబైలతేఫ్ట్ వెళ్ళి పొగోట్టుకున్న మొబైల్ ఐఎంఈ వివరాలు తెలియజేస్తే సెల్ పోన్ రికవరీ చేసేందుకు కర్నూలు పోలీసులు కృషి చేస్తారన్నారు. ఈ పోలీసు సేవ కు ఏలాంటి రుసుము చెల్లించకుండా ఉచితం అని , మొబైల్ పోయిన తర్వాత బాధపడడం కంటే ఆ మొబైల్ ఫోన్ పోగోట్టుకోకుండా జాగ్రత్తలు పాటించడం మంచిదని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. 669 మొబైల్స్ లలో అత్యధికంగా రికవరి చేసిన కర్నూలు ఫోర్త్ టౌన్ పియస్- కర్నూలు డిఎస్పీ ఆఫీసు అటాచ్ మెంట్ లో పని చేస్తున్న శేఖర్ బాబు 96 మొబైల్స్, ఆదోని టు టౌన్ పియస్ కు చెందిన నాగరాజు 30 మొబైల్స్ , ఇస్వి పియస్ కు చెందిన రామచంద్ర 16 మొబైల్స్ రికవరీ చేయడంతో జిల్లా ఎస్పీ అభినందించి , ప్రశంసా పత్రాలు అందజేశారు.

సెల్ ఫోన్ పోగోట్టుకున్న బాధితులు రికవరీ చేసి ఇచ్చినందుకు జిల్లా ఎస్పీ కి, సైబర్ ల్యాబ్ పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

1) మాధవ రెడ్డి కర్నూలు, పెద్దమార్కెట్.

నా మొబైల్ ను జనవరి 2024 లో కర్నూలు కొత్తబస్టాండు దగ్గర పొగోట్టుకున్నాను. నా ఫోన్ ను కర్నాటక రాష్ట్రం లో రికవరీ చేయడం చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు.

2) రామక్రిష్ణ కర్నూలు.

నా మొబైల్ ను కర్నూలు, విశ్వభారతి హాస్పిటల్ లో పొగోట్టుకున్నాను. నంద్యాల జిల్లా, ఆత్మకూరు లో రికవరీ చేయడం చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు.

3) శాంతకుమారి %-% కర్నూలు .

కర్నూలులో ఉన్న వావిలాల స్విమ్మింగ్ పూల్ దగ్గర మా అబ్బాయి మొబైల్ పొగోట్టుకున్నాడు. ఏప్రిల్ నెలలో మా అబ్బాయి చదువుకునే యాప్స్ అన్ని మొబైల్ లో ఉండేవి , చదువుకునే డేటా అంతా పరీక్షల సమయంలో పోవడంతో చాలా ఇబ్బందిగా ఉండేది. మొబైల్ కోడుమూరు లో దొరకడం చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు.

4) హారిక %-% కర్నూలు.

కర్నూలు వెంకటరమణ కాలనీ దగ్గర నా మొబైల్ పోయింది. నా మొబైల్ ను మహరాష్ట్ర లో రికవరీ అయింది. నా మొబైల్ దొరకడం నాకు చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు.

5) మహేష్ కర్నూలు, బి. తాండ్రపాడు. కర్నూలు, వెంకాయపల్లి దగ్గర మొబైల్ ను పొగోట్టుకున్నాను. నా మొబైల్ హైదరాబాద్ లో రికవరీ కావడం చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, సిఐలు తేజమూర్తి, కేశవరెడ్డి, నాగరాజా రావు, శివశంకర్, సైబర్ ల్యాబ్ సిఐ వేణుగోపాల్, సైబర్ ల్యాబ్ టెక్నికల్ టీం పోలీసులు పాల్గొన్నారు.

# శిరివెళ్లలో ఘనంగా ఏపీడబ్లుజేఫ్ ఆవిర్భావ దినోత్సవం

ప్రముఖుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసిన టిడిపి ప్రభుత్వం నేత సూర్య రామా సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి ఆళ్లగడ్డ ఏపీ డబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి సల్లేపల్లి మల్లికార్జున రెడ్డి







శిరివెళ్ల : ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆళ్లగడ్డ తాలూకా యూనియన్ ప్రధాన కార్యదర్సి సల్లేపల్లి మల్లికార్జున రెడ్డి ప్రముఖ టిడిపి నేత నీటి సంఘం అధ్యక్షులు సూర రామ మరియు శిరివెళ్ల సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా జర్నలిస్టులు యూనియన్ నాయకులు ప్రముఖులు ప్రజల సమక్షంలో భారీ కేక్ కట్ చేశారు.
మండల కేంద్రంలోని ఫైబర్ ఇంటర్ నెట్ కార్యాలయంలో ఏపీడబ్ల్యుజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమావేశం సల్లెపల్లి మల్లికార్జున రెడ్డి అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేశారు.
యూనియన్ అభివృద్ధి పురస్కరించుకొని భారీ కేక్ కట్ చేసి తేనీటి విందును ఏర్పాటు చేశారు
ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై రాజిలేని పోరాటం నిర్వహిస్తున్న యూనియన్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జర్నలిస్టుల ఐక్యతకు నిదర్శనం అన్నారు.
శిరివెళ్ల మెట్ట కాశిరెడ్డి నాయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.
కలం కార్మికులు అయినటువంటి జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఆత్మగౌరవ పెంపు కోసం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా చైతన్యమే ధ్యేయంగా సమాచార స్రవంతిలో భాగంగా విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు నిరంతరం యూనియన్ అండగా ఉంటుందని కార్యవర్గ సభ్యులకు జర్నలిస్టులకు మల్లికార్జున రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రముఖ నేత సుధా రామ సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి హరినాథ్ సహచర జర్నలిస్టులు ప్రముఖులు పాల్గొన్నారు.